# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


హైదరాబాద్ సోమవారం 20-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:87 పేజీలు:6 వెల: రూ.1/-


## తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్‌ది పేగు బంధం : ఎమ్మెల్సీ కవిత

ధర్మపురి , నవంబర్ 19:తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్‌ది పేగు బంధమని, కాంగ్రెస్‌ది అధికారం కోసం అహంకారమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితస్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు పెట్టే గుణం లేదని, అధికారకాంక్ష మాత్రమే ఉందని మండిపడ్డారు. పచ్చబడ్డ తెలంగాణను ఆగం కానివ్వద్దని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతతో కలిసి కవిత మహిళల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎన్నికలు ఉన్నాయని ఇతర పార్టీల వాళ్లు అది ఇస్తాము అది ఇస్తామని వచ్చి మాటలు చెప్పి పోతారని, కానీ ప్రజలకు వారు ఏమీ చేయరని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీకి 55 ఏళ్ల అవకాశం ఇస్తే ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు 55 ఏళ్లు అవకాశమిస్తే పెన్షన్ రూ. 200 ఇచ్చారని, రైతులకు పైసా ఇవ్వలేదని అన్నారు. అధికారం శాశ్వతం కాదని, అనుబంధం శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్ పార్టీది పేగు బంధమని, ఏమీ లేని నాడు తెలంగాణ ఉద్యమం కొసం కొట్లాడినాడు కూడా ప్రజలతో ఉన్నామని, ఇప్పుడు కూడా ప్రజలతోనే ఉంటున్నామని అన్నారు. గత పదేళ్ల కాలంలో తెలంగాణ పచ్చబడిందని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ చెప్పింది చేసి చూపించారని అన్నారు.

## ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య.. మన బతుకుదెరువు ముచ్చట : సీఎం కేసీఆర్




నాగర్ కర్నూల్, నవంబర్ 19: ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజల జీవన్మరణ సమస్య అని.. మన బతుకుదెరువు ముచ్చట.. అందుకే ఆలోచించి ఓటేయాలని చెబుతున్నానని సీఎం కేసీఆర్ అన్నారు. నాగర్ కర్నూల్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎన్నికల్లో ఆలోచించి ఓటేయాలి. అఘాదంగా.. చిన్నాన్న చెప్పిండు.. బామ్మర్ది చెప్పిండని ఓటు వేస్తే ధరణి పోతదని.. కరెంటు కాటగలుస్తది.. రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్. కాంగ్రెస్ పాలనలో మన ప్రాజెక్టులకు ఏం పేరు పెట్టారు. పాత మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టుల పేర్లు పెండింగ్ ప్రాజెక్టులు' అని పేరుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఇప్పుడు నీళ్లెలా వస్తున్నయ్..?

'జిల్లా పేరే పెండింగ్ జిల్లా. మరి ఇవాళ ఎలా నీళ్లు వస్తున్నయ్. 30 ఏళ్లు పండవెట్టిన కల్వకుర్తి స్కీమ్ ఎలా తయారై నీళ్లు వస్తున్నయ్? ఇవాళ ఏ డాంబర్ రోడ్డు మీద చూసినా వడ్ల కుప్పలే ఎండపోసి ఉన్నయ్. ఎక్కడ చూసినా ధాన్యపు రాశులే. తెలంగాణ 3కోట్ల ధాన్యం పండిస్తున్నది. కాంగ్రెస్ రాజ్యంలో మనకు ఏం పేరు పెట్టారు. మీది బ్యాక్‌వర్డ్ ఏరియా.. వడ్లు పండయ్.. పంటలు పండియ్యరాదు.. తెలివి లేదు.. వెనుకపడ్డరు అని మాట్లాడారు. వెనుకపడ్డరని ఆ సన్నాసులు మాట్లాడిన్రు. మరి మూడుకోట్ల టన్నుల వడ్లు ఎక్కడికెలి వచ్చినయ్. ఎట్ల పండినయ్. చేసేటోడు ఉండే అయితది. మళ్లీ కాంగ్రెస్‌ను నమ్ముకొనిపోతే వైకుంఠం ఆటలో పెద్దపాము మింగినట్లయితది. ధరణి తీసివేస్తే నష్టపోయేది రైతులే. మళ్లీ పైరవీకారులు వస్తరు. కడుపులో సల్ల కదలకుండా, మీ ఇండ్లకేలి అడుగుబయటపెట్టకుండా మీకు నీళు వస్తున్నయ్' అన్నారు.

### పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ ఎవడు తెచ్చిండు..

'తెలంగాణ కోసం దీక్ష చేసి పాణంపోయేదాక.. పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ ఎవడు తెచ్చిండు ? మీ ప్రతి ఇంటికి నల్లా నీరు తెచ్చింది ఎవరు? 'ఎనకటికి ఏవడో అన్నడట.. మీరంతా వంటలు వండిపెట్టండి.. నేను యాళ్లకు వచ్చి వడ్డిస్త అని అన్నడట'. ఈ యేషం గట్లనే ఉన్నది. ఇన్నేళ్లు తిప్పలు పడి చేస్తే.. కిందమీదపడి తొవ్వకచ్చినం. మొఖాలు తెల్లపడుతున్నయ్. రైతుల అప్పులు తీరుతున్నయ్. సొంత పెట్టుబడి పెట్టుకునే స్థాయికి వస్తున్నరు. దీన్ని చెడగొట్టుకోవద్దు. 15-16 ఏళు కొట్లాడి తెలంగాణ తెచ్చినవాడిగా క్షేమం కోరుత తప్ప చెడు జరగాలని కోరను. ఆలోచించకుండా ఓటు వేస్తే కిందిమీదయ్యే పరిస్థితి ఉంటది' అని హెచ్చరించారు.

### జిల్లా అవడమే కాదు జీవకళ వచ్చింది

'ఇవాళ ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ఇంత పెద్ద సంఖ్యలో మీటింగ్‌కు వచ్చారంటే మర్రి జనార్దన్‌రెడ్డి గెలుపు ఖాయమైంది. చాలా భారీ మెజారిటీ వస్తుంది. అందులో అనుమానం లేదు. జనార్దన్‌రెడ్డి లాస్ట్ టైమ్ అడిగితే మార్కండేయ లిఫ్ట్ చెప్పినాం. మూడురోజుల నుంచి దుంకుతున్నది. 8వేల ఎకరాలకు నీరుపారుతుంది. జనార్దన్‌రెడ్డి మంచినాయకుడు. సొంత డబ్బు ఖర్చుపెట్టి ప్రతి ఏడాది పేదసాదల పెళ్లిళ్లు చేస్తడు. ఆయన డబ్బు కోసం ఆశించి రాజకీయాల్లో లేడు. ఆయన మంచి వ్యాపారవేత్త. మీకో ఇంకో విషయం తెలియాలి. నాగర్‌కర్నూల్ నిజాం జమానాలో జిల్లాగా ఉండే. నడుమల కాంగ్రెసోళు ఆగం చేశారు. తెలంగాణ వచ్చాకనే మళ్లీ జిల్లా అయ్యింది. జిల్లా అవడమే కాదు జీవకళ వచ్చింది' అన్నారు.

### నాగర్ కర్నూల్ అభివృద్ధి బాధ్యత నాది..

'వంటలు వండుతున్నయ్. మెడికల్ కాలేజీ వచ్చింది. చాలా ఇన్‌స్టిట్యూషన్ వచ్చినయ్. జనార్దన్‌రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ కావాలని అడిగాడు. జనార్దన్‌రెడ్డిని గెలిపిస్తే నెలరోజుల్లోనే జీవో ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. మొన్ననే పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం చేశాను. వట్టెం రిజర్వాయర్ నిండితే 40-50వేల ఎకరాలకు నాగర్ కర్నూల్‌లో నీరు వస్తుంది. ఆ నాడు పాలమూరు ఎత్తిపోత పథకం లేదు. ప్రాజెక్టులను ఎండవెట్టి మనను అరిగోసపుచ్చుకున్నరు. ఇవాళ మంచిగ నడిచే తెలంగాణను కాపాడుడనేది మీ చేతుల్లోనే ఉంది. మీరే కాపాడుకోవాలి. జనార్దన్‌రెడ్డి ప్రజల కోసం కోరిన కోర్కెలను నెరవేర్చే బాధ్యత నాది. భారీ మెజారిటీతో గెలిపించండి.. నాగర్ కర్నూల్ అభివృద్ధి బాధ్యత నాది అని మనవి చేస్తున్న'నన్నారు.

## అవినీతి కాంగ్రెస్ టీంను మట్టికరిపిస్తాం : మోదీ

న్యూఢిల్లీ, నవంబర్ 19: రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గెలిపిస్తే అవినీతిపరుల జట్టును పారదోలతామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తారానగర్‌లో ఆదివారం జరిగిన ప్రచార ర్యాలీని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాట్స్‌మన్ ఒకరినొకరు రనౌట్ చేసుకునే క్రికెట్ టీం వంటిదని ఎద్దేవా చేశారు.

సీఎం అశోక్ గెహ్లాట్ మాజీ డిప్యూటీ సీఎం సచిన్ పైలట్ మధ్య సీఎం కుర్చీ కోసం జరుగుతున్న కలహాలను ప్రస్తావిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే రాజస్థాన్‌ను వేగంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. తమను గెలిపిస్తే అవినీతి జట్టును మట్టికరిపించి అభివృద్ధి దిశగా మెరుగైన స్కోర్ చేస్తామని రాజస్థాన్ విజయం సాధించేలా చేస్తామనీ చెప్పారు.

రాజస్థాన్ యువత, మహిళల భవిష్యత్‌కు పాటుపడతామని భరోసా ఇచ్చారు. రాజస్థాన్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ కనుమరుగవుతుందని మోదీ జోస్యం చెప్పారు. రాజస్థాన్‌లో ఐదేండ్ల కాంగ్రెస్ హయాంలో మహిళలు, దళితులపై నేరాలు పెచ్చుమీరాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కల్వకుర్తిలో 1.50లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే బాధ్యత నాది: సీఎం కేసీఆర్

కల్వకుర్తి, నవంబర్ 19: మహబూబ్‌నగర్ జిల్లాకు కాంగ్రెస్ రాజ్యంల పెండింగ్ ప్రాజెక్టుల జిల్లా అని పేరు పెట్టినారని సీఎం కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో అనేక బాధలు పడ్డమని, సాగు నీళ్లు, తాగు నీళ్లు లేవని, కరెంటు లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తిలో ఇవాళ జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. 'కాంగ్రెస్ పాలనలో పేదరికం, వలసపోవుడు, బతుక పోవుడే ఉండెనని అన్నారు. లాంబాడీ బిడ్డలు హైదరాబాద్‌లో ఆటోలు నడుపాల్సి వచ్చిందని చెప్పారు. ఇలా కాంగ్రెస్ పాలనలో అనేకమైన బాధలు అనుభవించినమని గుర్తుచేశారు.

'బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక పేదల సంక్షేమం, రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు తెచ్చినం. పారిశ్రామిక విధానాన్ని, ఐటీ రంగ విధానాన్ని అద్భుతంగా తీసుకపోతున్నం. మరె కాంగ్రెసోళ్లు ఏమంటున్నరు..? కేసీఆర్ అనవసరంగ రైతుబంధు ఇస్తున్నడు అని మాట్లాడుతున్నరు. రైతు బంధు వేస్తా..? కాదు గదా..? కాబట్టి బీఆర్ఎస్ పార్టీని, జైపాల్ యాదవ్‌ను మళ్లీ గెలిపిస్తే రైతుబంధును ఎకరానికి రూ.16 వేలకు పెంచుతం. కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు చాలు అంటున్నరు. నిజంగా మూడు గంటల కరెంటు సరిపోతదా..? మరె 24 గంటల కరెంటు కొనసాగాలంటే ఏం జెయ్యాలె. ఇక్కడి నుంచి జైపాల్ యాదవ్‌ను గెలిపించాలె. జైపాల్ యాదవ్ కమిటెడ్ పర్సన్. నా వెంటపడి రెండు డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ తీసుకొచ్చిండు. దాంతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అయ్యింది. పాలమూరు ఎత్తిపోతల నుంచి ఈ నియోజకవర్గానికి నీళ్లు వస్తున్నయ్' అని చెప్పారు.

'50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరెంటు ఇయ్యక, నీళ్లు ఇయ్యక కరువు రాజ్యమేలింది. ఉన్న తెలంగాణను ఆంధ్రాలో కలిపింది. ఉద్యమం చేసినోళ్లను కాల్చి చంపింది. అనేక బాధలు పెట్టింది. ఇప్పుడు పేదలకు, రైతులకు ఉపశమనం కల్పించి బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నది. కల్వకుర్తి దగ్గరి నుంచి రింగ్ రోడ్డు గూడా వస్తున్నది. దాంతో నియోజకవర్గ పరిస్థితే మారిపోతుంది. ఇక్కడి 40 తండాలను గ్రామ పంచాయితీలు చేసుకున్నం. గిరిజన బిడ్డల రిజర్వేషన్‌లు 10 శాతానికి పెంచుకున్నం. యాదవ సోదరులకు గొర్రెలను పంచినం. ఇవన్నీ మీ కండ్ల ముందు ఉన్నయ్. కాంగ్రెసోళ్లు ఏమీ చెయ్యలే. ఇప్పుడు వాళ్లే మళ్ల అధికారంలోకి వస్తం అంటున్నరు. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తం అంటున్నరు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ధరణిని తీసేస్తే ఏమైతది..? మళ్లీ దళారీ రాజ్యం వస్తది. లంచాలు ఇస్తెనే పనులు జరిగే రోజులు వస్తయ్. పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు కాట గలుస్తది. రైతుబంధుకు రామ్‌రామ్. దళితబంధుకు జైభీమ్. కాబట్టి అన్నీ ఆలోచించి ఓటేయాలని కోరుతున్నా' అన్నారు.

'కల్వకుర్తికి కొత్తగా వస్తున్న ఫార్మా పరిశ్రమ కూడా ఇక్కడి ప్రజలకు మేలు చేస్తది. బీసీలకు టికెట్‌లు రాని కాడ రాలేదు. వచ్చిన కాడనన్న గెలిపియ్యాలె. కల్వకుర్తిలో బీసీ బిడ్డలంతా ఓటేసి జైపాల్ యాదవ్‌ను గెలిపించాలె. జైపాల్ యాదవ్ ప్రజల మనిషి. ప్రజల మధ్య ఉంటడు. ప్రజల శ్రేయస్సు కోరేవాడు. ఆయన గెలిస్తే మీకు లాభం జరుగుతది. ఆయన కోరిన ప్రకారంగా పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి కల్వకుర్తి నియోజకవర్గానికి 1.50లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మరికొన్ని పనులకు సంబంధించి జైపాల్ యాదవ్ నాకు మెమొరాండం ఇచ్చిండ్రు. ఆ పనులన్నీ తప్పకుండా చేసి పెడుతనని నేను మనవి చేస్తున్న. కాబట్టి జైపాల్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలె' అని కోరారు.

## అభివృద్ధికి సంక్షేమానికి సమ ప్రాధాన్యత

**– డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్**

సికింద్రాబాద్ నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సికింద్రాబాద్ లో తమ పార్టీ విజయం ఖాయమని, హ్యాట్రిక్ సాధించానున్నామని, కాలనీలు, బస్తీలనే తేడాలు లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ.ఆర్.ఎస్. అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అడ్డగుట్ట డివిజన్ పరిధిలో ని లాలాగూడ ప్రాంతం కట్టెలమండి ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ తో కలసి పాదయాత్ర నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేశామని, సికింద్రాబాద్ ను అభివృద్ధిలో నడుపుతున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. 10 సంవత్సరాల కాలంలో తాము చేపట్టని పనులు లేవని, అన్ని మౌలిక వసతుల పై దృష్టి పెట్టమని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాముఖ్యతను కల్పిస్తూనే సంక్షేమ కార్యక్రమాల్లో సికింద్రాబాద్ ను అగ్ర భాగంలో నిలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో స్థానికులు పద్మారావు కు స్వాగతం పలికారు. భారాస సీనియర్ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ చీకటిరోజులు : మంత్రి నిరంజన్‌రెడ్డి




వనపర్తి , నవంబర్ 19: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులు తప్పవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, వనపర్తి బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లాలోని వనపర్తి మండలం చీమనుకుంటపల్లి, చిట్యాల, అంకూరు, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవని అన్నారు. ఇది తెలంగాణ బతుకుదెరువును నిర్ణయించే ఎన్నికలని అభివృద్ధి, సంక్షేమాలు జరుగాలంటే బీఆర్ఎస్ ను మరోసారి గెలిపించాలని కోరారు.

ప్రస్తుతమున్న రూ. 2,016 ఫించన్‌ను రూ.5 వేలకు పెంచుకోబోతున్నామని, రైతులకు పెట్టుబడుల ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో రైతుబంధు ను కూడా రూ.16 వేలు చేయాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. 'గ్యాస్ సిలిండర్ ధర పెంచేది, తగ్గించేది కేంద్రం పరిధిలో ఉంటుంది. కానీ ఎంత పెరిగిన ప్రజల మీద భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించి రూ.400 లకే సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.

తెలంగాణ రాకముందు వ్యవసాయం, గ్రామాలు ఎలా ఉండేవి. వచ్చిన తరువాత వచ్చిన మార్పును గమనించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో మెడికల్, ఇంజనీరింగ్, వ్యవసాయం, నర్సింగ్, వీజీ, మత్స్యకళాశాలలు తీసుకువచ్చాను వివరించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల గిరిజనతండాల్లో జీవన మార్పులు వచ్చాయని తెలిపారు. నాడు బీటలు బారిన భూముల ధరకు రెక్కలు వచ్చాయని చెప్పారు.

## అన్ని వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి తలసాని




హైదరాబాద్, నవంబర్ 19:ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్ పేట డివిజన్ లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన పలు చోట్ల మాట్లాడారు. పదేండ్లలో దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని వెల్లడించారు.

అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని బీఆర్ఎస్ ప్రభుత్వం కోరుకుంటుందని అన్నారు. 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర సంవత్సరాల లో జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గా కేసీఆర్ బాధ్యతలు చేపడతారని వివరించారు.

నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు, రోడ్లు నిర్మించామని తెలిపారు. దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రారంభించిన దళిత బంధు దళితులందరికీ అందజేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1200 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందజేస్తామని వివరించారు.

## సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ దోహదం : మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యపేట, నవంబర్ 19:అయ్యప్పస్వామి మాలధారణ సన్మార్గంలో నడవడానికి ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని విద్యానగర్‌లో శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష వల్ల ఏకాగ్రత , క్రమశిక్షణ, ప్రశాంతత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వివరించారు.

కుల మతాలకతీతంగా అందరూ ఒక్కటేననీ, ప్రతి దీక్షాపరునిలో అయ్యప్పస్వామి కొలువై ఉన్నాడనీ, దీక్షాకాలంలోనే కాకుండా ఆ సుగుణాలను జీవితాంతం పాటించాలని సూచించారు. భక్తి పారవశ్యం, అకుంఠిత దీక్షతో స్వాములు 41 రోజులు దీక్ష చేయడం అభినందనీయమన్నారు. ఏకభుక్తంతో శరీరాకృతిమారుతుందన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులు ప్రతీ ఒక్కరి పై ఉండాలని ఆకాంక్షించారు.

## విజయవాడలో కార్ రేసింగ్ కలకలం..

అమరావతి, నవంబర్ 19:విజయవాడలో కార్ రేసింగ్ కలకలం సృష్టించింది. రెండు స్కూటీలను ఫార్చునర్ కారు ఢీకొట్టింది. జాతీయ రహదారిపై రమేష్ ఆసుపత్రికి సమీపంలో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెంజ్, ఫార్చ్యూనర్ కారుల్లో అమ్మాయిలు, అబ్బాయిలు రేసింగ్ లో పాల్గొన్నారు. ఈ క్రమంలో రామవరప్పాడు వైపు వెళ్తున్న రెండు స్కూటీలను ఫార్చునర్ కారు ఢీ కొట్టింది. దీంతో స్కూటీలపై ఉన్న నలుగురు యువకులు గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడ్డారు. రెండు స్కూటీలు రెండు ముక్కలుగా విరిగిపోయయాయి. కారులో నుంచి అమ్మాయి, అబ్బాయిలు దిగి మరో కారులో పారిపోయారు.

## బీ ఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటుతో బుద్ధి చెప్పాలి

**– భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి**



యదాద్రి భువనగిరి నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇచ్చిన హామీలను ఇస్తూ బిఆర్ పార్టీ జనాలను మోసం చేస్తుంటే, గ్యారంటీ లేని కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అపసోపాలు పడుతోందని భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు.ఎన్నికలప్రచారంలో భాగంగా ఈ రోజు అనాజిపురం, రెడ్డినాయక్ తండా, సిరివేనికుంట, బొల్లేపల్లి, ఆకు తోటబావితండా, సురేపల్లి, పచ్చర్లబొడుతండా, నాగిరెడ్డిపల్లి, నందనం, నామత్ పల్లి , ఏర్రబెల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి ఎన్నికల ప్రచార యాత్రలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు బరోసా కల్పిస్తూ వరిదన్యానికి క్వింటాల్ కి 3100 రూపాయలను కేటాయించారనీ, పేదలకు 10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మహిళలకు ఒక శాతానికి వడ్డీ రుణాలు, బిసి ముఖ్యమంత్రి చేస్తాననీ హామీ ఇచ్చిందని, రైతులు ఎరువులు విత్తనాలు కొరకు 25 వందల రూపాయలు కేటాయింపు, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ, అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు మరియు ఇళ్లను కట్టిస్తామని చెప్పారు. 5 ఏళ్లలో లక్ష కోట్లలో బిసి అభివృద్ధి పథకం, మహిళా రైతు కార్పొరేషన్ ఏర్పాటు, ఆడబిడ్డ బరోసా కింద 21ఏళ్ల వచ్చే సరికి 2 లక్షల రూపాయల పథకాలతో పాటు ఇంకా ఎన్నో మంచి పథకాలు ఉన్నాయని అన్నారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో స్వంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని, ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, మూసి నది ప్రక్షాళన చెపిస్తానని, రుద్రెళ్ళి, సంగెం , ఇంద్రియాల బ్రిడ్జిలను కట్టిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జి కుందారపు లింగస్వామి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఎస్ టి సెల్ జిల్లా నాయకులు నరేష్, భువనగిరి మండల అధ్యక్షులు శేకర్ గౌడ్ మరియు ఆయా గ్రామల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యాలో పాల్గొన్నారు.

## గురుకులాల నుంచి డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు తయారయ్యారు: మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, నవంబర్ 19: పిల్లలకు మంచి చదువు, నాణ్యమైన వైద్యం అందించేందుకు తాము కృషి చేశామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా ఉంటామని ముందుకొచ్చినందుకు అసోషియేషన్ సభ్యులకు మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో తెలంగాణ ప్రాంతం బాగా వెనుకబడి ఉండెనని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు.

తెలంగాణ ఏర్పడకముందే బీడు భూములు కనిపించేవని, తర్వాత కాలువలతో సాగునీరు ఇచ్చి సస్యశ్యామలం చేశామని మంత్రి తెలిపారు. గతంలో పంటలు పండక రైతుల ఆత్మహత్యలు ఉండేవని, ఇప్పుడు



నాణ్యమైన విద్యుత్, డ్రిప్, వ్యవసాయ పనిముట్లు, రైతు బంధు, రైతు బీమా వంటి సదుపాయాలతో ఆ పరిస్థితులు లేకుండా పోయాయని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటకలో రోజూ ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ఏర్పడకముందు 268 గురుకులాల ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 1000 దాటిందని చెప్పారు. కాంగ్రెస్‌కు 11 సార్లు అవకాశం ఇచ్చినా ఏంచేయలేదని, ఇప్పుడు మరో ఛాన్స్ అని అడుగుతోందని విమర్శించారు.

కేసీఆర్ సీఎం అయిన తర్వాత గురుకులాలల్లో విద్యను ఇంటర్ వరకు పెంచారని, విద్యార్థులకు ఎంసెట్, నీట్‌లో నాణ్యమైన శిక్షణ ఇస్తున్నామని మంత్రి చెప్పారు. ఇప్పటివరకు గురుకులాల్లో చదివిన 6,652 మంది డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు అయ్యారని తెలిపారు. భవిష్యత్‌లో గురుకులాలను డిగ్రీ వరకు పెంచే కృషి జరుగుతోందన్నారు. అంతేగాక విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లే వారికి రూ.20 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. గురుకులాల్లో గత ఎనిమిదేండ్లుగా విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. అగ్రవర్ణ పేదల కోసం త్వరలోనే 119 నియోజకవర్గాల్లో గురుకులాలను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. బిడ్డ తల్లి చేతుల్లో ఎంత భద్రంగా ఉంటదో, కేసీఆర్ చేతుల్లో తెలంగాణ అంత భద్రంగా ఉంటదని అన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు.

# సమస్యల వలయంలో రేపటి పౌరులు

## (20 నవంబర్ "విశ్వ బాలల దినోత్సవం" సందర్భంగా)

నేటి బాలలే రేపటి పౌరులు. బాలల పెంపకంపైననే రేపటి దేశ భవిత ఆధారపడి ఉంటుంది. పిల్లల సంపూర్ణ శారీరక, మానసిక ఎదుగుదల తల్లిదండ్రులు, ప్రభుత్వాల మీదనే ఆధారపడి ఉంటాయి. శిశు పోషణ వల్ల వారి భవిష్యత్తు ఆరోగ్యం నిర్ణయించబడుతుంది. బాలల సమగ్రాభివృద్ధిలో తల్లితండ్రుల బాధ్యత అధికంగా ఉంటుంది. విశ్వ మానవాళికి సురక్షిత జీవనం, ఆరోగ్యం, ఆహారం, విద్య, మానవీయత లాంటి మౌళిక హక్కులు ఉంటాయి. ప్రపంచదేశాల్లో 385 మిలియన్ల బాలలు దారిద్య్రరేఖ దిగువన, 153 మిలియన్ల అనాధలు దుర్భర జీవితాన్ని గడపడం విచారకరం. వీరిలో రోజుకు 8,500 మంది బాలలు పోషకాహారలోపంతో మరణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పిల్లలకు పోషకాహారలోపం, వస్త్రాల లభ్యతలో కొరత, అనారోగ్య సమస్యలు, అవిద్య, అలక్ష్యం, బాలకార్మిక వ్యవస్థ, లైంగిక వేదింపులు, అంతర్జాల అశ్లీలత లాంటి సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. విశ్వ బాలల సమస్యలు, ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని 1959లో ఐరాస తీర్మానం ప్రకారం ప్రతియేటా 20 నవంబర్ రోజున "ప్రపంచ/విశ్వ బాలల దినోత్సవం" నిర్వహిస్తున్నారు. 1949 నుండి కొన్ని దేశాల్లో 01 జూన్ రోజున బాలల దినాన్ని పాటించే ఆనవాయితీ కూడా ఉండేది.

### వైరుధ్య వాస్తవాలు:

భారతదేశంలో గత రెండు దశాబ్దాలుగా పేదరికం 21 శాతం తగ్గడం, శిశు మరణాలు సగానికి పైగా కట్టడి కావడం, 80 శాతానికి పైగా గర్భిణులు ఆసుపత్రుల్లో ప్రసవించడం లాంటి అనుభవాలతో పాటు 2 మిలియన్ల పిల్లలు బడులకు దూరమైపోవడం వంటి విభిన్న వాస్తవాలు బయట పడ్డాయి. దీనికి తోడుగా నిన్నటి కోవిడ్-19 కల్లోలం కారణంగా ఉద్భవించిన సామాజిక ఆర్థిక ప్రభావంతో అదనంగా మిలియన్ల 5 సంవత్సరాల లోపు వయస్సుగల బాలలు ప్రమాదకర పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, సగానికి పైగా బాలల మరణాలు నమోదు అవుతున్నాయని 'యూనిసెఫ్-2020 నివేదిక' కఠిన వాస్తవాలను వెల్లడించడం విచారకరం. ప్రతి ముగ్గురు బాలల్లో ఒక్కరు తీవ్ర పోషకాహారలోపంతో బాధ పడుతున్నారు. పోషకాహారలోపంతో బాధపడుతున్న బాలలకు కరోనా లాంటి అనేక అంటువ్యాధులు తొందరగా సోకుతాయని తెలుపుతున్నారు. కడుపేదరికం, పని దొరక్క పోవడం, ఆహార అభద్రత కారణాలు బాలల ఆరోగ్యంపై విష ప్రభావాన్ని చూపిస్తున్నాయి. విపత్తులు, ఉక్రెయిన్ యుద్ధం, ద్రవ్యోల్బణం పెరుగుదల వంటి ప్రతికూలతల ఫలితంగా పోషకాహార సరఫరా దెబ్బతిని, ధరలు పెరగడంతో బాలలు కనీస పోషకాహారానికి దూరం అవుతూ, తీవ్ర పోషకాహారలోప స్థితితో 38.4 శాతం బాలల శారీరక అభివృద్ధి ఆగిపోయిన కారణంగా వయస్సు కన్న అతి తక్కువ ఎత్తుతో (స్టంటింగ్) పొట్టి వాళ్ళలా మారుతున్నారని కూడా గుర్తించారు.

### ప్రకృతి విరుద్ధ లింగ నిష్పత్తి:

మన దేశంలో మగ శిశువుల కన్న ఆడ శిశు మరణాలు ఎక్కువగా నమోదు కావడం బాధాకరం. దీని కారణంగా మగ ఆడ పిల్లల నిష్పత్తి 1000:900 ఉండడం ప్రకృతి విరుద్ధమని తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా 5 ఏండ్ల లోపు బాలురు 7 శాతం మరణిస్తే, మన ఇండియాలో 11 శాతం బాలికలు మరణిస్తున్నారు. గ్రామీణ, పట్టణ మురికివాడలు, యస్‌సి, యస్‌టి, పేదకుటుంబాలకు చెందిన పిల్లల్లో పోషకాహారలోపం, ఆరోగ్యవసతుల లేమి, బాల్యవివాహాలు, పాఠశాలలకు పిల్లలు దూరమవడం, పరిసరాల మరియు వ్యక్తిగత అపరిశుభ్రత, సురక్షిత త్రాగునీరు లేకపోవడం లాంటి సమస్యలు చుట్టు ముడుతున్నాయి. దేశ కౌమారదశ (10 - 19 ఏండ్ల) పిల్లల జనాభా 253 మిలియన్లు ఉన్నది. బాల్యవివాహాలు చేసుకున్న కూతుర్ల సంఖ్యలో ప్రపంచ దేశాల్లో భారత్ 4వ స్థానంలో ఉంది. వీరిలో అనారోగ్యం, చిన్నతనంలోనే తల్లి కావడం, పోషకాహారం అందకపోవడం, ఆర్థిక వెనుకబాటు, సంతానం బలహీనంగా ఉండటం వంటి సమస్యలు వెన్నాడుతాయి. కౌమారదశ బాలికల్లో 54 శాతం, 30 శాతం బాలురు రక్తహీనత సమస్యలతో సతమతం అవుతున్నారు. మన దేశంలో 60-90 శాతం బాలికలు ఏదో ఒక సందర్భంలో లైంగిక అత్యాచారాలు, హింసలు లేదా వేధింపులను అనుభవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 189 దేశాల మానవ అభివృద్ధి సూచిక జాబితాలో ఇండియా 130వ స్థానంలో ఉన్నది. భారతదేశ భాగ్యవిధాతలుగా ఎదగాల్సిన బాలలు ఆహారకొరత, పోషకాహారలోపం, అనారోగ్యం, అవిద్య, బాలకార్మిక వ్యవస్థ, బాలల లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు లాంటి తీవ్ర సమస్యలతో సంసారం చేస్తున్నారు.

### పోషకాహార అభద్రత:

కరోనాకు ముందు ప్రపంచవ్యాప్తంగా 47 మిలియన్ల బాలలు పోషకాహార (వేస్టింగ్) సమస్యలతో సహజీవనం చేస్తే, ప్రస్తుత కరోనా అనంతర కాలంలో వారి సంఖ్య 54 మిలియన్లకు చేరడం మె?దటి సారి ఈ మిలినియంలో జరిగింది. కరోనా వ్యాప్తితో పేద దేశాలలో పోషకాహార లోపంతో బాధపడుతున్న 5 ఏండ్ల లోపు బాలల సంఖ్య 14.3 శాతం పెరిగిందని గుర్తించారు.

దీని పర్యవసానంగా సగానికి పైగా బాలలు పోషకాహారలోపంతో మరణిస్తున్నారని అనుమానిస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 250 మిలియన్ల బాలలకు విటమిన్-ఏ అందలేదని, దాదాపు 25 శాతం వరకు పోషకాహార లోపం పెరిగిందని తేల్చారు. వీటి ఫలితంగా 1.28 లక్షల అదనపు బాలల మరణాలు జరుగవచ్చని విశ్లేషించారు. గర్భిణి స్త్రీలకు అందవలసిన సమతుల పోషకాహారం అందక పోవడం కూడా పరిస్థితి తీవ్రతను మరింత జటిలం చేస్తుందని నివేదిక తెలుపుతోంది. బాలలకు జీవించడం, శారీరకంగా మానసికంగా ఎదగడం, వేధింపుల నుండి రక్షణ, అభివృద్ధిలో పాలుపంచుకోవడమనేవి రాజ్యాంగ హక్కులని గుర్తించింది. ఆకలి, అకాలమరణాలు, అత్యాచారాలు, బాలకార్మిక దురాచారం, అవిద్య, పోషకాహారలేమి లాంటి సవాళ్ళను దేశం సమర్థవంతంగా ఎదుర్కోవలసి ఉంది. మన దేశంలో 2012-17 మధ్య కాలంలో 2.43 లక్షల బాలికలు/మహిళలు కనబడకుండా పోయారని విషయం విస్మయాన్ని కలుగజేస్తున్నది.

### బాలల పరిరక్షణ మన బాధ్యత:

ంపటి పౌరుల పోషకాహార హక్కులను కాపాడేందుకు ఆయాదేశాల ప్రభుత్వాలు, సామాన్య ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, దాతలు వెంటనే స్పందించాల్సి ఉంది. ఆహార ఉత్పత్తి రంగాల ప్రోత్సాహం, ఆహార సరఫరా నియంత్రణ, తల్లిపాల రక్షణ, బాలలకు, తల్లులకు సమతుల ఆహార లభ్యతలను కాపాడాల్సి ఉంది. బాలల్లో పోషకాహార లోపాల్ని గుర్తించి తగు చర్యలు తీసుకోవడం, పేద కుటుంబాలకు ఆహారాన్ని ఇంటి వద్దనే పంపిణి చేయడం, పాఠశాలల్లో సురక్షిత మధ్యాహ్న భోజనం కల్పించడం లాంటి అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ ప్రణాళిక ప్రకారం పలు విపత్తులను సమర్థవంతంగా తట్టుకుంటూనే ఐదేళ్ల లోపు బాలలను రక్షించుకోవడానికి రెస్పాండ్(స్పందించు), రికవర్(క్షేమంగా బయటపడడం), రీఇమేజిన్(తిరిగి రూపాన్నివ్వడం) అనబడే త్రిసుత్రాలను ప్రతిపాదించారు.

బాలల సమస్య జటిలం కాక పూర్వమే తగు చర్యలు తీసుకోవడం, సమస్యలతో సతమతమవుతున్న వారిని రక్షించుకోవడం, బయట పడిన వారిని సంరక్షించుకోవడం అనే విషయాలకు కట్టుబడి మాతాశిశ ఆరోగ్యాలను చూసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని నమ్ముదాం. రేపటి తరాన్ని పువ్వుల్లో పెట్టుకొని పెంచుకుంటూ, ఆరోగ్యకర యువ శ్రేష్ట భవ్య భారతాన్ని నిర్మించుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# జన శక్తి ముందు.. వందల కోట్లు లెక్క కాదు

## -నేను, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు కాదు ఒక్కటే
## -కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జన శక్తి ముందు.. వందల కోట్లు లెక్క కాదని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శనివారం నాడు పెనుబల్లి మండలం కుప్పెనకుంట్లలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో తుమ్మల పాల్గొని మాట్లాడుతూ.."చారిత్రక ఘట్టం సత్తుపల్లితో మొదలవుతుంది. సొంతంగా ఖర్చు పెట్టి అభ్యర్థులను గెలిపించే ఓటర్లు ఉన్న ఏకైక నియోజకవర్గం సత్తుపల్లి మాత్రమే. నేను, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరు కాదు ఒక్కటే. అహంకారంకు, ఆత్మభిమానానికి మధ్య ఇప్పుడు పోటీ జరుగుతుంది.

ప్రజల కోసం చిత్తశుద్ధితో యజ్ఞంలా రాజకీయం చేశా. సీతారామ ఇస్తానంటేనే బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరాను. నా చిన్నప్పుడే దివంగత నేత నందమూరి తారక రామారావు నాకు మంత్రి పదవి ఇచ్చారు. నాకు మంత్రి పదవి అవసరం లేదు.. మంత్రి పదవి కోసం నేను కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. ముఖ్య మంత్రులు ఉన్న నియోజకవర్గాలతో పోలిస్తే సత్తుపల్లి నెంబర్ వన్. 80, 90 ఏళ్లలో కూడా కాంగ్రెస్ పార్టీ జెండాను మోసేందుకు వస్తున్నారు.

సత్తుపల్లి అభ్యర్థి మట్టా రాగమయిని గెలిపిస్తే మేం గెలిచినంత సంతోష పడతాం. ప్రజల శక్తి ముందు వందల కోట్లు లెక్క కాదు. పది రోజులు మీరు కష్టపడాలి.. ఆ తర్వాత మేం కష్టపడతాం. ప్రజా అభిమానంతో 40 ఏళ్లుగా ప్రజల ముందు ఉంటున్నాను. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఏర్పడుతుంది. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తాం. ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవనాకి మధ్య పోరాటం. ఎన్టీఆర్ రాజకీయ జన్మ ఇస్తే సత్తుపల్లి ప్రజలు ఆశీర్వదించారు. జలగం వెంగళరావు నేను సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెరిగేలా రాజకీయం చేశాం. వెంసూరు లిఫ్ట్....బేతుపల్లి కాల్వ పూర్తి చేసి సాగు నీటి కష్టాలు దూరం చేశా.

గోదావరి జలాలతో సత్తుపల్లిని సస్య శ్యామలం చేయడం కోసమే బీఆర్ఎస్‌లో చేరా. అవినీతి అరాచక రాజకీయాలు తరమి కొట్టాలని కాంగ్రెస్ పార్టీలో చేరాం. నేను, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇద్దరం సత్తుపల్లి అభివృద్ధికి పాటు పడతాం. గోదావరి జలాలతో సత్తుపల్లినీ పచ్చగా మార్చడం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరాను. వంద , రెండు వందల కోట్లు అధికార పార్టీ ఖర్చు పెట్టినా గెలుపు కాంగ్రెస్ పార్టీదే. సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి రాగమయిని గెలిపించాలి''అని తుమ్మల పిలుపునిచ్చారు'' అని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# తెలంగాణ బీజేపీ తమ మేనిఫెస్టో విడుదల

## -ధరణి స్థానంలో మీ భూమి యాప్
## -బీఆర్ఎస్ పార్టీ అవినీతిపై విచారణకు కమిటీ
## -4 శాతం ముస్లింల రిజర్వేషన్ల రద్దు
## -ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాకు కమిటీ
## -మేనిఫెస్టో విడుదల చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

హైదరాబాద్, నవంబర్ 19:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ బీజేపీ తమ మేనిఫెస్టో విడుదల చేసింది. హైదరాబాద్‌లోని నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో బీజేపీ మేనిఫెస్టో విడుదలైంది. ఈ సందర్భంగా తెలంగాణను ప్రగతిపథంలో నడిపేందుకు 10 అంశాల కార్యాచరణను బీజేపీ నేతలు ప్రకటించారు. ధరణి స్థానంలో మీ భూమి యాప్ అందుబాటులోకి తెస్తామని.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ, రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై విచారణకు కమిషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో తెలిపారు.

**మేనిఫెస్టోలోని ముఖ్యాంశాలు ఇవే..**

ధరణి స్థానంలో మీ భూమి యాప్

గల్ఫ్ బాధితుల కోసం నోడల్ ఏజెన్సీ ఏర్పాటు

ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు

బీఆర్ఎస్ పార్టీ అవినీతిపై విచారణకు కమిటీ

4 శాతం ముస్లింల రిజర్వేషన్ల రద్దు

ఉమ్మడి పౌరస్మృతి ముసాయిదాకు కమిటీ

ఎస్సీల వర్గీకరణకు సహకారం

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు

అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు రూ.2,500 సాయం

వరికి రూ.3,100 మద్దతు ధర

ఆసక్తిగల రైతులకు ఉచితంగా దేశీయ ఆవుల పంపిణీ

నిజామాబాద్‌లో టర్మరిక్ సిటీ అభివృద్ధి

డిగ్రీ, ప్రొఫెషనల్ విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు

నవజాత బాలికలకు ఫిక్స్‌డ్ డిపాజిట్

ఉజ్వల పథకం లబ్ధిదారులకు 4 ఉచిత గ్యాస్ సిలిండర్లు

# సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన చూసి గుండెలు మండుతున్నాయి

కామారెడ్డి నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన చూసి గుండెలు మండుతున్నాయని ప్రొఫెసర్ కోదండరాం ఆవేదన వ్యక్తం చేశారు. కోదండరాం మాట్లాడుతూ కేసీఆర్‌పై మండిపడ్డారు.

"ఒకే కుటుంబం అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకుంది. కాళేశ్వరం ద్వారా జేబులు నింపుకున్నారు. మీ దృష్టి ఇసుక దందాలు, కాంట్రాక్టుల మీద ఉంది కానీ ప్రజా సంక్షేమం మీద లేదు.

సర్కారు నడిపే పద్ధతి ఇది కాదు.. మంది సొమ్ము తినడం మంచిది కాదని చెప్పినందుకే నాతో గొడవ పెట్టుకున్నారు. కేసీఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెస్తే.. చనిపోయిన వారి త్యాగాలకు ఎలా విలువ కట్టాలి. తెలంగాణ ప్రజల తరఫున న్యాయం చెప్పే అవకాశం కామారెడ్డి ప్రజలకు దక్కింది.

మేడిగడ్డ కూలినట్లు కేసీఆర్ సర్కారును కూల్చాలి." అని ప్రజలకు కోదండరాం పిలుపునిచ్చారు.

# కాచిగూడలకాలేరు వెంకటేష్ కు ప్రజల బ్రహ్మ రథం

## -పనిచేసే బీఆర్ఎస్ కే పట్టం కడతాం
## - కాలేరునే గెలిపిస్తాం

హైదరాబాద్ నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); అంబర్ పేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ గారు కాచిగూడ డివిజన్ వైఎంసీఏ, రెడ్డి హాస్టల్ లైన్, విక్రమ్ నగర్, శివాజీ నగర్, వెజిటబుల్ మార్కెట్ ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార పాదయాత్రకు జనం నీరాజనాలు పలికారు.

డివిజన్ ప్రెసిడెంట్ భీష్మ దేవ్, సీనియర్ నేత డా శిరీష ఓం ప్రకాశ యాదవ్, మాజీ కార్పొరేటర్ రామ్ చందర్ రాజు గార్ల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సీఎం కేసీఆర్ గారి సారధ్యంలో తాము ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని, అంబర్ పేట అభివృద్ధిని కొనసాగిస్తామని చెబుతూ, మరో సారి ఆశీర్వదించాలని కాలేరు వెంకటేష్ కోరారు.అంబర్ పేటలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న కాలేరు గారినే గెలిపిస్తామని స్థానిక ప్రజలు సంతోషంగా తమ తీర్మానాన్ని ప్రకటించారు.

# మతతత్త్వ మజ్లిస్ పార్టీని ఓడించే సత్తా, దమ్ము ఉన్న పార్టీ బీజేపీ ఒక్కటే

## -బీజేపీ జాతీయ అగ్రనేత డాక్టర్ కె. లక్ష్మణ్



హైదరాబాద్ నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కార్వాన్ అమర్ సింగ్కు మద్దతుగా డాక్టర్ లక్ష్మణ్ ప్రచారం కార్వాన్ బీజేపీ అభ్యర్థి టి అమర్సింగ్ మద్దతుగా కార్వాన్ నియోజకవర్గంలోని గుడిమల్కాపూర్ పరిసరాలలో బీజేపీ జాతీయ అగ్రనేత డాక్టర్ కె. లక్ష్మణ్, గోవా బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ సదానంపేట్ తానా వడేలు ఎన్నికల ప్రచారంలో భాగంగా షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మతతత్త్వ మజ్లిస్ పార్టీని కార్వాన్లో ఓడించే సత్తా, దమ్ము ఉన్న పార్టీ బీజేపీ ఒక్కటేనని, అన్ని వర్గాల ప్రజలూ కమలం పువ్వు గుర్తుకే ఓటేసి అమర్ సింగ్ను కార్వాన్ ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్వాన్ నియోజకవర్గంలో అభివృద్ధి ఒకే వర్గం వారు ఉంటున్న ప్రాంతాలకే పరిమితమయ్యిందని, నేడు నియోజకవర్గంలో ఇరవై యేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. లోపాయికారి ఒప్పందంతో ఎన్నికల బరిలో నిలిచిన మక్షస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీజేపీ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి టి. అమర్ సింగ్ మాట్లాడుతూ కార్వాన్ ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం కల్పిస్తే కార్వాన్ను అభివృద్ధిపథంలో ఉరకలు వేయిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతంగా నిర్వహించాలి



న్యూఢిల్లీ, నవంబర్ 19:వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర విజయవంతంగా నిర్వహించాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ మండల అధికారులను ఆదేశించారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహణ తీరు, ప్రజల భాగస్వామ్యంను పరిశీలించారు. వచ్చే వారం పి.ఆమిటి, కొండవాడ, లక్కగూడ, చేముడుగూడ తదితర గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహణ ఏర్పాట్లను శనివారం ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ప్రజలకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర సభలపై ముందస్తు సమాచారం అందించాలని ఆయన ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, అన్ని బ్యాంకుల శాఖలు విధిగా పాల్గొనాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలలో నమోదు కాకుండా ఉన్నవారి జాబితా సాధ్యమైనంత మేరకు ముందుగా సేకరించి వారిని పథకాల కోసం నమోదు చేయాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ది పొందాలని ఆయన ఆదేశించారు.

పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలు ఉండాలి

పాఠశాలలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలు ఉండాలని ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. పి.ఆమిటి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాలను పరిశీలించారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ కట్టడాల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతుందని, నీటి ఎద్దడి అవకాశాలు ఉండవని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులలో సైతం వీటిపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి వనరులు పుష్కలంగా లభించే విధంగా చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాములమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అసోంలో ఉత్సాహంగా సాగుతున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర




న్యూఢిల్లీ, నవంబర్ 19:వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అసోంలోని వివిధ ప్రాంతాల్లో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ రోజు, కర్బీ అంగ్లాంగ్‌లోని లాంగ్‌సోమెపి డెవలప్‌మెంట్ బ్లాక్‌లో, కోక్రాఝర్ జిల్లాలోని దౌలబ్రి వద్ద యాత్రలు జరిగాయి. మరొక (ఐఈసీ) వ్యాన్ బక్సా జిల్లాలోని బేతాబరికి చేరుకుంది. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ఐఈసీ వాహనాలు ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాల గురించి వివరిస్తూ లబ్ధిదారులను ఆకర్షిస్తున్నాయి. యాత్రకు సహకారంగా, ఆయిల్ ఇండియా లిమిటెడ్, బక్సాలోని లబ్ధిదార్లకు తక్షణ గ్యాస్ కనెక్షన్లను అందించింది. ఈ కార్యక్రమం, ఆయా ప్రాంతాల్లో ప్రభావాన్ని చూపుతూ, ప్రజల నుంచి గణనీయమైన భాగస్వామ్యాన్ని సాధించింది.

"బిర్సా ముండా జయంతి - జన్ జాతి గౌరవ్ దివస్" సందర్భంగా, గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఈ నెల 15న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించారు. యాత్రలో భాగమైన ప్రచార వాహనాలు గిరిజన జిల్లాల్లో పర్యటిస్తున్నాయి. 2023 నవంబర్ 15 నుంచి 2024 జనవరి 26 వరకు దేశంలోని అన్ని జిల్లాలకు ఆ వాహనాలు వెళ్లేలా యాత్రను రూపొందించారు.

పారిశుద్ధ్య సౌకర్యాలు, ఆర్థిక సేవలు, విద్యుత్ కనెక్షన్లు, నిరుపేదలకు గృహాలు, ఆహార భద్రత, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య వంటి సేవలను అర్హత గల లబ్ధిదార్లకు అందించడం యాత్ర ప్రధాన లక్ష్యం. సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాయి, పథకాల ప్రయోజనాలు చివరి మైలులోని చివరి వ్యక్తి వరకు చేరేలా చూస్తాయి.

# వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం -పద్మపుష్కరిణిలో పవిత్రస్నానం



తిరుపతి, నవంబర్ 19: శ్రీ పద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించుకుని, కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శనివారం పంచమి తీర్థం (చక్రస్నానం) అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారు జన్మించిన పద్మ పుష్కరిణిలో అసంఖ్యాకంగా పవిత్రస్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. అంతకుముందు ఉదయం శ్రీ పద్మావతి అమ్మవారు పల్లకీలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అమ్మవారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమి తీర్థ మండపానికి వేంచేపు చేశారు. అదేసమయంలో తిరుమల శ్రీవారి ఆలయం వద్ద తెల్లవారుజామున 5.30 గంటలకు బయలుదేరిన సారె ఉదయం 11 గంటలకు తిరుచానూరు అమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా అర్చకులు పంచమి తీర్థ మండపంలో అమ్మవారికి సారె ను సమర్పించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

## అమ్మవారికి శ్రీవారి కానుక

శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారు కానుకలు పంపారు. రూ.2.5 కోట్లు విలువైన 5 కిలోల బరువు గల బంగారు కాసులమాల, శ్రీ సుందరరాజస్వామి వారికి యజ్ఞోపవీతాన్ని సారెతో పాటు తిరుపతి పురవీధులలో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించారు.

## సిరులతల్లికి స్నపనతిరుమంజనం

పంచమి తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్‌కు ఉదయం వేడుకగా శోభాయమానంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం లతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన పచ్చ చామంతులు, యాలకులు, ఆఫ్రికన్ గ్రేప్స్, రెడ్, ఎల్లో రోజా పెటల్స్, వట్టివేరు, తులసిమాలలతో చేసిన కిరీటాలు భక్తులను కనువిందు చేశాయి. తిరుపూర్ కు చెందిన దాతలు అమ్మవారికి మాలలు, కిరీటాలను ప్రత్యేకంగా తయారు చేయించారు.

## ఆకట్టుకున్న ఫలపుష్పం మండపం

పంచమి తీర్థం సందర్భంగా పంచమి మండపం వద్ద ఒక టన్ను పుష్పాలతో ఏర్పాటుచేసిన మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో తామర పూలు, రోజాలు, లిల్లీలు తదితర 6 రకాల, కట్ ఫ్లవర్స్, 6 రకాల సంప్రదాయ పుష్పాలతో గార్డెన్ సిబ్బంది అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 12 నుండి 12.10 గంటల మధ్య పంచమి

తీర్థం (చక్రస్నానం) ఘట్టం ఘనంగా జరిగింది. చక్రత్తాళ్వార్‌తో పాటు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తజనం పద్మ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. కాగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు బంగారు తిరుచ్చి వాహనంలో అమ్మవారి ఉత్సవర్లను ఊరేగించిన అనంతరం రాత్రి 9.30 నుండి 10.30 గంటల సమయంలో శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం నిర్వహించారు. ఇదిలా ఉండగా ఈనెల19వ తేదీ ఆదివారం సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు అమ్మవారి ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నట్టు అలయ అధికారులు తెలిపారు.

### వైభవోపేతంగా చక్రస్నానం: చైర్మన్

ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మీడియా తో మాట్లాడారు. లక్షలాది మంది భక్తుల సమూహంలో అమ్మవారి పంచమితీర్థ మహోత్సవం వైభవోపేతంగా జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా 50 వేలకు పైగా భక్తులు అమ్మవారి పద్మసరోవరంలో చక్రస్నానం సమయంలో పుణ్యస్నానాలను ఆచరించారని తెలిపారు. ఇంకా వేలాదిమంది భక్తులు వస్తున్నారని, సాయంత్రం వరకు ఈ పుణ్యస్నాన వేడుక జరుగుతూనే ఉంటుందని వివరించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో అమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిగాయన్నారు. అన్ని విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది, పోలీసులు, శ్రీవారి సేవకులు, పారిశుద్ధ్య కార్మికులు విశేషంగా కృషి చేశారని వారిని అభినందించారు. భక్తులందరికీ అమ్మవారి కరుణాకటాక్షాలు కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి,ఈవో ఏవి ధర్మారెడ్డి దంపతులు, చంద్రగిరి ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం దంపతులు, సివిఎస్‌వో నరసింహ కిషోర్, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, ఎస్వీబీసీ సీఈఓ షణ్ముఖ్ కుమార్, సిఈ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, లోకనాథం ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ మేనిఫెస్టో చూశాక బిఆర్ఎస్ కాంగ్రెస్‌లకు వణుకుపుట్టింది

నిజామాబాద్, నవంబర్ 19:బీజేపీ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో చూశాక.. బిఆర్ ఎస్, కాంగ్రెస్ లకు వణుకు పుట్టిందనీ బీజేపీ అభ్యర్థి

ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నిజామా బాదు నగరం లోని 6 వ డివి జన్ వినాయక నగర్ హను మాన్ జంక్షన్ నుంచి బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్య నారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ లో పెద్ద ఎత్తున బిజెపికే మద్దతు పలుకుతున్నారని అర్బన్ లో కాషాయం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజే పీ ఇచ్చినా మాట నిలబెట్టు కుంటుందన్నారు.

పసుపు బోర్డు ప్రకటన, అయోధ్య రామ మందిర నిర్మాణం.. నిన్నటి మేనిఫెస్టో లో డిగ్రీ విద్యార్థుల కు ఉచిత ల్యాప్ టాప్, వృద్ధు ల్లకు ఉచిత కాశి, అయోధ్య యాత్ర, పుట్టిన ఆడపిల్లలకు 2లక్షల డిపాజిట్, ఉజ్వల యోజన వారికి ఉచితంగా 4 సిలెండర్ లు, సంవత్సరానికి 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, ఇండ్లు లేని నిరుపేదలకు ఉచితంగా ఫ్లాట్స్, ఇండ్లు లేని వారికి పక్క ఇండ్లు ఇవ్వడం ఇవ్వన్ని చుసిన తరువాత పేదల కు ఒక నమ్మకం కలిగింద న్నారు. బీజేపీ మాట ఇచ్చిన తరువాత తప్పదన్నారు.ఉచిత విద్య, వైద్యం మీద ద్రుష్టి పెట్టాము అని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ లను ఓడించాలన్నారు. ఒక్కసారి బీజేపీ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే బీజేపీ అభివృధి చేసి చూపిస్తుందన్నారు.

# బీ ఆర్ ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కే పద్మశాలీల మద్దతు

### -తీర్మానం చేసిన సికింద్రాబాద్ పద్మశాలీ సంఘం



సికింద్రాబాద్ నవంబర్ 19(ఎక్స్ ప్రెస్ న్యూస్);: సికింద్రాబాద్ నియోజకవర్గం లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు వివిధ వర్గాల నుంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో శనివారం సికింద్రాబాద్ పద్మశాలి సంఘం పద్మారావు గౌడ్ కు ఎన్నికల్లో మద్దతును ప్రకటించింది. సికింద్రాబాద్ నియోజకవర్గం లోని ఆయిదు మునిసిపల్ డివిజన్ల పరిధులలో తమ అనుబంధ సంఘాలు బీ ఆర్ ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు అనుకూలంగా మద్దతునిస్తాయని సంఘం అధ్యక్షుడు కే.ఒడియన్ శ్రీనివాస్, కార్యదర్శి ఆదేపు రవి, కోశాధికారి అంకెం శ్రీకాంత్, నేతలు మంద జగన్, సీ హెచ్ మల్లేష్ లు ఓ ప్రకటనలో తెలిపారు. పద్మారావు గౌడ్ భారీ అడిక్యతతో విజయం సాధించేందుకు తమ సంఘం సహకరిస్తుందని పేర్కొన్నారు. కాగా పద్మశాలి సంఘం తనకు పూర్తి మద్దతు తెలుపుతూ తీర్మానించడం పట్ల పద్మారావు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బిసిల అభ్యున్నతికి దేశంలో పాటుపడుతున్న ఏకైక సిఎం జగన్




అమరావతి, నవంబర్ 19: వెనుకబడిన తరగతుల, అణగారిన వర్గాలకు అభివృద్ధికి సహకార అందించే నేత దేశంలో ఎవరైనా ఉన్నారు అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని డిప్యూటీ సీఎం అమ్జాద్ భాష, రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్, గుమ్మనూరు జయరాం, ఉషశ్రీ చరణ్ అన్నారు. వైయస్సార్సీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా కర్నూలు జిల్లా పత్తికొండలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. గతంలో పాలకులు అణగారిన వర్గాల వారిని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నారని విమర్శించారు. జగనన్న ఇచ్చిన స్ఫూర్తితో పత్తికొండలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఒకవైపు అభివృద్ధి పనులు చేపడుతూ,మరోవైపు సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. జగనన్న మంత్రివర్గాన్ని చూస్తే సామాజిక న్యాయాన్ని ఎలా పాటిస్తున్నారు అని అర్థమవుతుందని మంత్రులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అర్హత ప్రమాణికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి జగనన్న కృషి చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.అంతకు ముందు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు వైసిపి ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రజలకు వివరించేందుకు చేపట్టిన బస్సు యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,రాష్ట్ర మంత్రులు అంజద్ భాష,ఉషా శ్రీ చరణ్, గుమ్మనూరు జయరాం,ఆదిమూలపు సురేష్, కర్నూలు మేయర్ బి వై రామయ్య, ఎంపీ సంజీవ్ కుమార్, మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్సీలు మధుసూదన్, రమేష్ యాదవ్ తదితర నేతలు బస్సుపై ప్రదర్శనగా గుత్తి సర్కిల్ వరకు భారీ ర్యాలీతో వచ్చారు. వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ బస్సు యాత్రకు స్వాగతం పలికారు, గిరిజన మహిళలను నృత్యాలు, గురవయ్యల సాంస్కృతిక ప్రదర్శన, కోలన్నల ఉత్సాహం మధ్య ర్యాలీ అట్టాహసంగా జరిగింది.

# ఈ ఎన్నికలే తెలంగాణ చివరి దశ ఉద్యమం కావాలి-రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 19:నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ కోసమే పోరాటం చేశారని, ఈ ఎన్నికలే తెలంగాణ చివరి దశ ఉద్యమం కావాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీట్‌ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అడ్వకేట్ జనరల్ ను నియమించ లేదన్నారు. ప్రజాస్వామ్యంపై పోరాడుతూ కాంగ్రెస్ ప్రజల్లోనే ఉందన్నారు. భూమి కోసం తెలంగాణలో ఎన్నో ఉద్యమాలు జరిగియని గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావాలన్నారు. గతంలో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొందని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ, సమన్యాయం లేదంటూ విమర్శించారు. హక్కుల కోసం తెలంగాణ ప్రజలు మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి వచ్చిందని పిలుపునిచ్చారు. నాలుగు కోట్ల ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, అభివృద్ధి ఇచ్చేందుకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో రూపొందించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజాదర్బార్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పదేళ్లలో ప్రజలను బానిసలుగా చూసే పాలన సాగిందని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తుదిదశ ప్రజా ఉద్యమంలో మీడియా పాత్ర కీలకం కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రాంతాలను భట్టి ప్రాధాన్యతలు మారుతాయని, సిఎం కెసిఆర్ ఇచ్చే ఫించన్ల కంటే కర్నాటకలో ఎక్కువ ఇస్తున్నారని, మేనిఫెస్టోలో బిఆర్ఎస్ ఐదు వేల రూపాయలు ఇస్తామని పెట్టిందని, తొమ్మిదేళ్ల నుంచి ఎందుకు ఇవ్వలేదని రేవంత్ అడిగారు. ఎస్సి వర్గీకరణపై గతంలోనే బిజెపి హామీ ఇచ్చిందని, కెసిఆర్ కుటుంబ పెత్తనాన్ని ఇన్నాళ్లు ప్రజలు భరించారని, నిజాం తరహా పాలన ఇన్నాళ్లు కొనసాగిందని విమర్శలు గుప్పించారు.

# నకిలీ సమాచార హక్కు చట్ట కార్యకర్తపై పోలీసులు దృష్టి సారించాలి

### -వసూల్ ధ్యేయంగా యూట్యూబ్ ఛానల్..
### - మహనీయుల పరువు తీస్తున్న నకిలీ విలేఖరి..
### - సీనియర్ మాజీ మంత్రికి చెడ్డ పేరు తెస్తున్నాడంటూ ప్రజలు గుసగుసలు..

ఖమ్మం, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): ఓ ప్రబుద్ధుడు ఖమ్మం జిల్లా కేంద్రంగా సమాచార హక్కు చట్టం పేరుతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నానంటూ అధికారులను బ్లాక్మెయిల్ చేస్తూ సీనియర్ మంత్రి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని సామాన్య ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాయకులను, అధికారులను టార్గెట్ చేస్తూ యూట్యూబ్ ఛానల్ పేరుతో భారీగా డబ్బులు దండుకుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. నా వెనక సీనియర్ మంత్రి ఉన్నాడు, నా మీద ఎన్ని కేసులైన గాని భరిస్తాను. ఎందుకంటే రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి నేను అడిగిన డబ్బులు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తూ అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇప్పుడు మీరెన్ని కేసులు పెట్టుకున్న నాకు ఏం కాదు రాబోయేది మా




ప్రభుత్వమే అంటూ డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం ప్రజలు అధికారులను కోరుతున్నారు. కులాల్లో అగ్రకులంగా చెప్పుకుంటున్నా ఆ వ్యక్తి డబ్బులు వసూలు చేయడం వెనుక ఎవరున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. సదరు ఆర్టీఐ యాక్టివిస్ట్ సమాచార హక్కు చట్టం పేరుతో దరఖాస్తులు పెట్టి జిల్లా అధికారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ సీనియర్ మాజీ మంత్రికి భారీగా చెడ్డ పేరు మూటగట్టినట్లు బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్.టి.ఐ కార్యకర్తనంటూ చెప్పుకుంటూ ఎస్సీ,ఎస్టీ కులస్తులతో జాతీయ, తెలంగాణ రాష్ట్ర కమిషన్ లో కేసులు వేస్తూ ఇతర కులాలను వేధిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నకిలీ సమాచార హక్కు చట్ట కార్యకర్త పై పోలీసుల దృష్టి సారించాలని ఖమ్మం ప్రజలు కోరుకుంటున్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

నల్గొండ, నవంబర్ 18: దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని



వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు నయీమ్, రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం, మాచారం, పొట్లపాడు, పెన్ పహాడ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు పేర్ల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాల అభివృద్ధి ప్రదాత మంత్రి సూర్యాపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి గెలుపే లక్ష్యంగా గ్రామంలో వికలాంగుల ఇళ్ల కు డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.వికలాంగులకు సబ్సిడీ రుణాలు ట్రై సైకిల్లు, వీల్ చైర్లు, ఉచిత కంప్యూటర్లు, ఐదు శాతం రిజర్వేషన్ కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. వికలాంగులకు వికలాంగుల పెన్షన్ 4000 నుండి 5000 వరకు దశల వారీగా పెంచి వారి అభివృద్ధికి కృషి చేసింది అన్నారు. రాబోయేఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి డైరెక్టర్ తూముల ఇంద్రసేనారావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, మాజీ సర్పంచ్ ఊరుకొండ రాధాకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఒగ్గు గోపి, డైరెక్టర్ గూడపురి రవి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్, నాయకులు బంటు నారాయణ బోల్లెద్దు వినోద్, ఎస్ ఉప్పలయ్య, సుభాన్, హనుమంతు, రవి, రంగయ్య, పోశాలుహుసేన్. రవి. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్

### - ఖమ్మంలో అభివృద్ధికి అహంకారానికి జరుగుతున్న పోరు
### - నేను చేసిన అభివృద్ధిని చుసి ప్రోత్సహించి అభివృద్ధి వైపు నిలవాలి

ఖమ్మం, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం ప్రముఖ న్యాయవాది పోట్ల మాధవరావు అధ్వర్యంలో వారి నివాసంలో జరిగిన ఆత్మీయ




సమ్మేళనం..త్రీ టౌన్ లోని కిరాణా జాగిర్ మర్చంట్ హాల్ నందు కురువెళ్ళ ప్రవీణ్, దేవత అనిల్, వేములపల్లి నగేష్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో అభివృద్ధికి అహంకారానికి జరుగుతున్న పోరులో విజ్ఞులు నేను చేసిన అభివృద్ధిని చుసి ప్రోత్సహించి అభివృద్ధి వైపు నిలవాలని కోరారు. ఖమ్మం ప్రజల ఆకాంక్ష మేరకు రూ.2500 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు అనుగుణంగా అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. గడచిన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి స్వతంత్రం వచ్చిన 75 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయలేదని, కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండటం, ఇక్కడ నేను మంత్రిగా ఉండటం వల్లే సాధ్యమైంది అని అన్నారు. జరిగిన అభివృద్ధి ప్రజల స్వీయ అనుభవంలో ఉంది..నా అభిమతం..నా ఆకాంక్ష ఖమ్మం అభివృద్ధి తప్ప ఇంకేం కోరికలు లెని వాడని అని అన్నారు. ఖమ్మం అభివృద్ధిపై నాకున్న తపన, నాకున్న కమిట్మెంట్ వేరే వాళ్లకు ఉండదు అని స్పష్టం చేశారు. ఇక్కడి నుండి మార్కెట్ ను తరలించాలని ప్రయత్నం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మళ్ళీ నాపై పోటీ చేయడానికి వస్తున్నాడని రైతులు, కార్మికులు, కర్షకులు ప్రజలు ప్రశించాలని కోరారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఖమ్మం త్రీ టౌన్ కు గుండెకాయ లాంటి మార్కెట్ ను ఇక్కడ నేను ఉన్న వరకు ఎక్కడికి పోదు అని స్పష్టం చేశారు. మార్కెట్ ను కాపాడటమే కాకుండా కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. గడచిన తొమ్మిదిన్నర ఏళ్లుగా ఇక్కడ వ్యాపారాలకు సజావుగా సాగేందుకు ముల్లు కర్ర పట్టుకుని కాపలాగా ఉన్నానని అందుకే ఇప్పటి వరకు దందాలు, చందాలు లేకుండా మీ వ్యాపారాలు సజావుగా సాగా యని పేర్కొన్నారు. భవిష్యత్ లో కూడా ఇంకా ఇలానే ఉంటుంది.. కానీ మీరు కాంగ్రెస్ మాయ మాటలు నమ్మితే మళ్ళీ త్రీ టౌన్ పూర్వ వైదవం కోల్పో యి పాత స్థితికి వస్తుంది అని సూచిం చారు. వర్తక, వాణిజ్య వ్యాపారులు తగిన నిర్ణయం తీసుకుని కారు గుర్తుపై ఓటు వేసి మీ అజయ్ అన్న ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, వేములపల్లి వెంకన్న, పారా నాగేశ్వర రావు, జీవీ మాల్ అధినేత ఉమా గాజుల మహేశ్వర రావు, ప్రముఖ వ్యాపారి ఈశ్వర ప్రగాఢ హరి బాబు, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, రాయపుడి వెంకటరమణ, గార్లపాటి సంతోష్, కార్పొరేటర్ దొన్వాన్ సరస్వతి, పసుమర్తి రాం మోహన్, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, గొడవర్తి శ్రీనివాస్, నున్నా మాధవ రావు, మిట్టపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ, బిచ్చాల తిరుమల రావు, మేకల సుగుణ రావు, డోకుపర్తి సుబ్బారావు, తదితరులున్నారు.

# కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటీఏంలా మారింది..జేపీ నడ్డా

హైదరాబాద్, నవంబర్ 19:బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కు ఏటీఎం లాగా మారిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నారాయణపేటలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములను కేసీఆర్ దోచుకున్నారని ఆరోపించారు.

బీఆర్ఎస్ అంటే అవినీతి, రాక్షసుల పార్టీ అని తీవ్ర విమర్శలు చేశారు. సీఎం కేసీఆర్ అవినీతి వల్లనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కీలక వ్యాఖ్యలు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఒక కేసీఆర్ కుటుంబానికి లబ్ధి జరిగిందని.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ఫలాలు ప్రజలకు అందడం లేదని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ధారించే ఎన్నికలన్నారు. రాబోయే ఎన్నికలు తెలంగాణ స్వరూపాన్ని మార్చే ఎన్నికలని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పార్టీ పాలనను ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపికి ఓటేసి కేసీఆర్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

# ఎంపీ వద్దిరాజు నూతన దంపతులకు ఆశీస్సులు



ఖమ్మం, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరానికి చెందిన ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య-లలిత దంపతుల కనిష్ఠ పుత్రిక చరిత పెళ్లి కృష్ణా జిల్లా నందిగామ మండలం తమిరిశకు చెందిన మాడపాటి సోమయ్య-నాగమణిల ప్రథమ కుమారుడు శ్రీకాంత్ తో ఘనంగా జరిగింది. ఖమ్మం వైరా రోడ్డు శ్రీశ్రీ సర్కిల్ వద్ద వాసిరెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం జరిగింది. ఈ పెళ్లికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మున్నూరుకాపు ప్రముఖులు ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ, విప్ప అనురుథ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# తుమ్మలని ఆశీర్వదించిన ప్రొఫెసర్ హర గోపాల్



ఖమ్మం, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాని ఎండగడుతూ తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జి. హర గోపాల్ రాష్ట్ర పర్యటనలో భాగంగా నేడు ఖమ్మంలో మేధావుల అవగాహన సదస్సుకు వచ్చిన సందర్భంగా ఆదివారం ఉదయం ఖమ్మం పట్టణంలోని లెనిన్ నగర్ లో టీపీజేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ టి.వేణు నివాసంలో

ప్రొఫెసర్ హరగోపాల్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన తుమ్మల నాగేశ్వరరావు నియంత కెసిఆర్ ను విభేదించి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖమ్మం లో పోటీ చేస్తున్న తుమ్మలని అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావుతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న తుమ్మలనాగేశ్వరరావు



ఖమ్మం, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం పట్టణంలోని త్రీ టౌన్ ప్రాంతాల్లోని వాసవి గార్డెన్లో ఖమ్మం నగర ఆర్య వైశ్యుల తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న తుమ్మల నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో తుమ్మల అధికార అహంకారంతో ఆర్య వైశ్యులను బెదిరిస్తూన్నారు. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఆర్య వైశ్యులు నాకు మద్దతుగా నిలిచారు. ఆర్య వైశ్యుల ఆత్మ గౌరవం తెలియని వారు విర్రవీగుతున్నారు

కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్ ను చంపేస్తామని బెదిరించారు. ఖమ్మం చరిత్రలో ఏనాడైనా ఇలాంటి అరాచకం చూసామా. ఖమ్మంలో అభివృద్ధిపై చర్చకు వచ్చే దమ్ముందా ఛాలెంజ్ చేసిన తుమ్మల

ప్రకాశ్ నగర్ బ్రిడ్జి...బై పాస్ బ్రిడ్జి...మార్కెట్ నిర్మాణం..ఆర్వోబీ హాస్పిటల్స్ నిర్మాణం చేసిన చరిత్ర నాది గోళ్ళపాడు ఛానల్ కాంట్రాక్టర్ ను బెదిరించి 70కోట్ల పని 170 కోట్లకు పెంచి సొంత కంపెనీతో దోచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు నా పూర్తి మద్దతు అరాచకం అవినీతి అక్రమ కేసులు లేని ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిలక్, మధు, తల్లాడ రమేష్ తో పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కెటీఆర్ రోడ్ షోకి భారీగా తరలిరావాలి

## -మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్



మక్తల్ నవంబర్ 19(ఎస్ ప్రెస్ న్యూస్ ); అమరచింత మున్సిపాలిటీ లో 10వార్డుల ముఖ్య నాయకులతో సమావేశం అయిన..రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ గారు ఎన్నికల ప్రచార సరళిపై, వార్డు సమస్యలపై సమీక్షించారు.

కెసిఆర్ చేసిన సంక్షేమాన్ని గడప గడపకి వివరించా లి.నూతన మ్యానిఫెస్టోని ప్రతి ఓటర్ కి వివరించి..అందరూ సమన్వయంగా కలసి పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ, చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి గెలుపె లక్ష్యంగా అందరూ కలసి పనిచేయాలని అని డాక్టర్ ఆంజనేయ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అన్ని వార్డుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం

చేర్యాల, నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 10వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు.

# అందోల్ బీజేపీ అభ్యర్థి, బాబు మోహన్‌కు షాక్ ఇచ్చిన తనయుడు

## -మంత్రి హరీశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

సంగారెడ్డి నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అందోల్ బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి బాబు మోహన్‌కు ఆయన తనయుడు షాక్ ఇచ్చాడు. బాబువోహన్ కొడుకు ఉదయ్ బాబుతో పాటు జోగిపేట మున్సిపల్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ, అందోల్ బీజేపీ మండల ప్రెసిడెంట్ నవీన్ ముదిరాజ్, చౌటకూర్ మండల ప్రెసిడెంట్ శేఖర్, ఇతర బీజేపీ నాయకులు పార్టీలో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ వైపు నిలబడాలని, పార్టీ గెలుపు కోసం అందరం కలిసి కృషి చేయాలని మంత్రి పిలుపుని చ్చారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయ మన్నారు. సీఎం కేసీఆర్ పాల నలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, స్థానిక ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ బౌలింగ్ చేస్తే అమిత్ షా బ్యాటింగ్.. బౌండరీ లైన్ వద్ద బీజేపీ నేతలు : సంజయ్ రౌత్

ముంబై, నవంబర్ 19:భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యక్రమం రాజకీయ రంగు పులుముకుంటుందని వ్యాఖ్యానించారు. మోదీ బౌలింగ్ చేస్తే అమిత్ షా బ్యాటింగ్ చేస్తారని బీజేపీ నేతలు బౌండరీ లైన్ వద్ద నిలబడతారని ఎద్దేవా చేశారు.

ప్రధాని మోదీ ఉన్నందువల్లే మనం వరల్డ్ కప్ గెలిచామని ఆ ఘనతను వీరు తామ ఖాతాలో వేసుకుంటారని చెప్పారు. కేంద్రంలో, కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్కటీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

ఎవరైనా మరణించినా, స్పోర్ట్స్ ఈవెంట్ అయినా అన్నీ రాజకీయ రంగు పులుముకున్నాయని అన్నారు. ఈ రోజుల్లో ఏదైన జరగవచ్చని రౌత్ వ్యాఖ్యానించారు. ఇక ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య అహ్మదాబాద్‌లో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# మిస్ యూనివర్స్' కిరీటాన్ని దక్కించుకున్న షెన్నిస్ పలాసియోస్

న్యూ డిల్లీ నవంబర్13 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రతిష్ఠాత్మక 'మిస్ యూనివర్స్' కిరీటాన్ని షెన్నిస్ పలాసియోస్ దక్కించుకున్నది. నికరాగ్వా దేశానికి చెందిన 23 ఏండ్ల షెన్నిస్ పలాసియోస్ 'మిస్ యూనివర్స్ -2023' టైటిల్‌ను గెలుచుకున్నది. ఇక గత ఏడాది చాంపియన్ మాజీ విశ్వ సుందరి ఆర్ బానీ గాబ్రియేల్ ఈ కిరీటాన్ని షెన్నిస్ కు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక అందాల పోటీల్లో ఎంతో ప్రాముఖ్యత సొంతం చేసుకున్న 72వ మిస్ యూనివర్స్ పోటీలు శాన్ సాల్వడార్ వేదికగా ఆదివారం అట్టహాసంగా జరిగాయి. 84 దేశాల నుంచి యువతులు ఇందులో పాల్గొన్నారు. ప్రపంచ సుందరి కిరీటాన్ని దక్కించుకున్న తొలి నికరాగువా మహిళగా షెన్నిస్ పలాసియోస్ నిలిచింది. ఇక థాయ్ లాండ్ కు చెందిన ఆంటోనియా పోర్సిల్డ్ మొదటి రన్నరప్ గా నిలువగా.. ఆస్ట్రేలియాకు చెందిన మోరయా విల్సన్ రెండో రన్నరప్‌గా నిలిచింది.

# సిగ్గులేకుండా మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తెస్తమంటున్నరు.. రాజ్యమంతా ఆకలి బతుకులే కదా..? : సీఎం కేసీఆర్

జోగులాంబ గద్వాల, నవంబర్ 19: కాంగ్రెస్ మళ్లీ ఇందిరమ్మ రాజ్యం మళ్లీ తెస్తామంటుందని.. ఇందిరమ్మ రాజ్యమంతా ఆకలి బతుకులేనని సీఎం కేసీఆర్ విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కాంగ్రెస్ పాలనపై కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తిపోశారు. ఆయన మాట్లాడుతూ.. 'ఏం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ ఉన్నన్ని రోజులు ఏమైంది మన బతుకు ? ఆ నాడు చేసింది చాలాక మళ్లీ కాంగ్రెస్ నాయకులు చెబుతున్నరు సిగ్గులేకుండా. ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెబుతున్నరు. ఇందిరమ్మ రాజ్యంలో ఏముండే ? మనం చూడలేదా? ఎన్టీ రామారావు పార్టీ రెండురూపాయలకు కిలోబియ్యం ఇచ్చేదాక ఆకలి బతుకులే కదా? ఇందిరమ్మ రాజ్యమంతా ఆకలి బతుకులు. అంత ఎండి సచ్చినం. ఎవ్వడు ఆదుకున్నోడు లేదు. పేదల బాధలు పట్టించుకున్నోడు లేదు. పేదలకడుపు నింపాలన్న సోయి లేదు. రైతుల పొలాలకు నీరిచ్చే సోయి లేదు. ఏదీ చేయలేదు' ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తెలంగాణ బతుకును నాశనం చేశారు..**

'తెలంగాణను ఆగం పట్టించి.. తెలంగాణ బతుకును నాశనం చేశాం




[illegible]. ఆ నాడు జరిగిన అన్యాయాలన్నీ ఒకటి ఒకటి సరిదిద్దుకుంటూ వస్తున్నాం. ఆర్డీఎస్‌పై తుమ్మిళ్ల ఎత్తిపోతల కట్టుకున్నాం. దాని ద్వారా 35వేల ఎకరాలకు నీరు వస్తుంది. మిగిలిన దానికి రావాల్సి ఉంది.

మల్లమ్మకుంట రిజర్వాయర్ ఇక్కడ కావాలి. తప్ప కుండా రిజర్వాయర్‌ను చేసి పెడతాం. చిన్నోనిపల్లి త్వరగా పూర్తి కావాలి. నెట్టెంపాడు 99-100 ప్యాకేజీ పెండింగ్ పనులన్నీ పూర్తి కావాలని కోరుతున్నారు. ఇవన్నీ తప్పకుండా ఏర్పాటు చేస్తానని మనవి చేస్తున్నా. ఎమ్మెల్సీ వెంకట్రామ్‌రెడ్డి ఎంత పట్టుదల ఉండే మనిషో మీకు తెలుసు. నిజాయితీ గల వ్యక్తో మీకు తెలుసు.

ప్రజలకు చేశారు తప్పా.. ఎన్నడూ ఎవరిని నుంచి ఆశించిన వ్యక్తులు కాదు. మొన్నటి మొన్న ఆర్డీఎస్‌కు మొన్న నీళ్లు ఆగిపోయాయి.

సరిగా రాక పంటలు ఎండిపోతుంటే ఎమ్మెల్సీ ఫోన్ చేసి జూరాల లింక్ కెనాల్ నుంచి నీళ్లు ఆగిపోయినయ్.. అవివచ్చేటట్టు చేస్తే మా పంటలు బతుకుతయ్ అని పట్టుపడితే అధికారులకు మాట్లాడి నీళ్లు పంపించాను. వెంకట్రామ్‌రెడ్డి ప్రజల్లో ఉండే మనిషి. అలంపూర్‌తో పెనవేసుకున్నటువంటి కుటుంబం. కాబట్టి విజయున్ని గెలిపించాలి. వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలంపూర్‌కు అవసరాలన్నీ తీరుస్తాను. ఇక్కడ వంద పడకల ఆసుపత్రి కావాలని కోరారు. దాన్ని కంప్లీట్ చేసుకున్నాం. రూ.14కోట్లతో ఆర్డీఎస్ కాలువ పూడికతీత పనులన్నీ జరుగుతున్నయ్. చెరువులన్నీ మిషన్ కాకతీయ కింద బాగు చేసుకున్నాం. రాబోయే రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి చేసి కరువు అనేది అలంపూర్ రాకుండా చూసే బాధ్యత నాది. ఎట్లయితే తుమ్మిళ్ల రిజర్వాయర్‌ను కంప్లీట్ చేశామో అదే పద్ధతిలో మీకు అవసరమైన నీళ్ల కోసం అన్నిరకాల ప్రయత్నాలు జరుగుతయ్' అన్నారు.

# భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి: తుషార్ కాంత మహంతి




ఖమ్మం, నవంబర్ 19:(నేటనిజం ప్రతినిధి): భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ అబ్జర్వర్ తుషార్ కాంత మహంతి అన్నారు. ఆదివారం ఎన్నికల అబ్జర్వర్ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల భవనంలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్ర ఏర్పాట్లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిసి టివిలను పరిశీలించారు. భద్రతా సిబ్బందిని స్ట్రాంగ్ రూమ్ చుట్టూ నిఘా పెట్టాలని అన్నారు. లెక్కింపు కేంద్ర ఏర్పాటు పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. టేబుళ్ల ఏర్పాటు, ఏజెంట్ల సీటింగ్, ఇవిఎంల కదలికలు, అధికారులు, లెక్కింపు విధుల సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, నిష్క్రమణ గురించి అడిగి తెలుసుకుని, సూచనలు చేశారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అబ్జర్వర్ అన్నారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు ఉన్నారు.

# గెలిచిన వెంటనే పెండింగ్లో ఉన్న మామిడిపల్లి నుంచి నిజాంబాద్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తా

- అధికారంలోకి వచ్చినాక మండలంలోనిసమస్యలన్నీటిని పరిష్కరిస్తా
- టీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోయి గోస పడొద్దు
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): అధికారం లోకి రాగానే కోనరావుపేట మండలంను సస్యశ్యామలం చేస్తానని, అలాగే మామిడిపల్లి నుంచి నిజామాబాద్ బ్రిడ్జి నిర్మాణం చేపడతానని వేములవాడ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చెనమినేని వికాస్ రావు హామీ ఇచ్చారు.

కొనారావ్ పేట మండలం మామిడి పల్లి,బావుసాయి పేట,గోవిందరావు తండా, వట్టిమల్ల, గొల్లపల్లే,కమ్మరిపేట తండా,జై సేవలాల్ బుక్కరెడ్డి తండా,మరిమడ్ల అజ్మీరా తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ ఈదేశంలో సామాజిక న్యాయం కేవలం బీజేపీ వల్ల మాత్రమే సాధ్యం అని ఈరోజు బీసీ ముఖ్యమంత్రి అయితే రాబోయే రోజుల్లో దళితుడు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కూడా బీజేపీ లో మాత్రమే సాధ్యం అని మోడీ బీసీ వర్గానికి చెందిన వ్యక్తి కనుకే మొదటిసారి ఒక దళితుడు నీ రెండవ సారి గిరిజన మహిళను రాష్ట్రపతి చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశలల్లో అన్ని మౌలిక వసతుల కల్పన ధ్యేయం అని .కేంద్రం లో రాష్టం లో బీజేపీ అధికారం



లోఉండటం వల్ల సంక్షేమ పథకాల అమలు సులభం అవుద్ది అన్నారు. పెద్ద ప్రజల ఆకలి విలువ తెలిసిన వాడు కనుకే పేదలకు 5 కిలోల రేషన్ బియ్యం పంపిణీ నీ మరో 5 యేళ్లు పొడిగించారు అని అన్నారు ..ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, మహిళలు, ప్రజలు, పాల్గొన్నారు.

# అంచనాలకు అనుగుణంగా రైల్వే ఆదాయం..

అమరావతి, నవంబర్ 19: అత్యంత సురక్షితంగా, నిర్దిష్ట సమయంలో సరుకు రవాణా చేయడంలో రైల్వే ఎంతగానో ఉపయోగపడుతుందని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.రవికుమార్ రెడ్డి తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్లో ఉన్న పోర్ట్ అధికారులతో వ్యాపార అభివృద్ధిపై ఆయన విజయవాడలో ఇవ్వాల (శనివారం) ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విజయవాడ డివిజన్ లో డింగ్ ట్రెండ్లు లక్ష్యాలు సరుకుల వారీగా లోడింగ్ పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

ఏడాది మిగిలి ఉన్న ఆర్థిక సంవత్సరంతో పాటు, రాబోయే ఆర్థిక సంవత్సరంలో సరుకుల వారీగా లోడింగ్ అంచనాలను డివిజన్ మీదుగా సరుకు రవాణా చేసే అన్ని వాడరేవుల అధికారులు అంచనాల రూపొందించుకోవాలన్నారు. బ్రాంచ్ అధికారులు డివిజన్ పై రోడ్డు డిస్పాచ్ దూరాన్ని విశ్లేషించి, గరిష్ట సామర్థ్యాన్ని పంపించేందుకు, రైలు రవాణా ద్వారా అందించే ప్రయోజనాలు, రాయితీలను వివరించడం ద్వారా సరుకు రవాణా వినియోగదారులతో చర్చలు జరపాలని సూచించారు.

బిక్కవోలు, మచిలీపట్నం, రాయపట్నం, కాకినాడ గేట్ వే పోర్టులలో రాబోయే గతి శక్తి టెర్మినల్, వాటి ట్రాఫిక్ అంచనాల పై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. కేవలం భాగస్వామ్య మార్గాలే కాకుండా సహకార సమన్వయ వ్యూహాన్ని అనుసరించి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ట్రాఫిక్ ను సరిదిద్దడం అనే ఉమ్మడి లక్ష్యాన్ని చేరుకోవడానికి జోన్ డివిజన్లోని వాడరేవుల అధికారులకు పూర్తిస్థాయి సహకారం మార్గదర్శకత్వం తాను ఎప్పుడు మద్దతు, సహకారం ఇస్తానని హామీ ఇచ్చారు.

విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఆనంద్ పాటిల్ మాట్లాడుతూ.. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో డివిజన్ ఆదాయం అంచనాలకు అనుగుణంగా ఆశాజనకంగా ఉందన్నారు. ఇదే ఊపుతో ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో మరింత ఆదాయాన్ని మెరుగుపరుచుకునే విధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గూడ్స్ రాకల టర్న్ రౌండ్ సమయాన్ని తగ్గించాలని వాటికి మెరుగైన సేవలు అందించడంలో సహాయపడేందుకు ట్రాఫిక్ పరిణామాన్ని మెరుగుపరచాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ వ్యాపార అభివృద్ధి సమావేశంలో మచిలీపట్నం పోర్టు, అదాని కృష్ణపట్నం, కాకినాడ సి పోర్టు, రామయ్యపట్నం పోర్ట్, కాకినాడ గేట్వే పోర్ట్ లిమిటెడ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధం:పొంగులేటి

- తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో భోగాన్ని అనుభవిస్తున్న కేసీఆర్ కుటుంబం
- మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి
- తెలంగాణ ప్రజలను మోసం చేసి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారు
- మీరందరూ బచ్చాగాళ్లు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150 సంవత్సరాలు
- బీఆర్ఎస్ కు బిజెపికి ఉన్న లాలూచి ఏంటి..
- ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే యాదవులకు కట్టిన డబ్బులకు గొర్రెలు అందిస్తాం
- ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): నిరంకుశ పాలనకు ఇందిరమ్మ రాజ్యంకు జరుగుతున్న యుద్ధమని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం, రాజుపేట, రాజుపేట బజార్,తాళ్లగడ్డ తండా, ఈశ్వరమాదారం, మద్దివారిగూడెం,మందడి నరసయ్య గూడెం, మంగలి తండా, బికారి తండా, భగత్ వీడు, సోమ్లా తండా, సీతల తండా, పాలేరు, భోజ్యా తండా, నాన్ తండా గ్రామాల్లో పొంగులేటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెచ్చుకున్న తెలంగాణ రాష్టంలో బోగాన్ని అనుభవిస్తుంది కెసిఆర్ కుటుంబమని, రాష్టాన్ని, ప్రజల సొమ్ముని దోచుకొమని ఇవ్వలేదు కెసిఆర్ కి అన్నారు. మీరందరు బచ్చాగాళ్ళు కాంగ్రెస్ పార్టీ వచ్చి 150సంవత్సరాలు అవన్నీ మర్చిపోయి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్తాయి మీది కాదని విమర్శించారు. కట్టక కట్టక ఒక ప్రాజెక్ట్ కడితే ఒకటి క్రుంగి పోయింది, మరొకటి నేర్రెలు ఇచ్చింది, ఎందుకు కెసిఆర్ ను కేంద్రం అరెస్ట్ చేయలేదు, బీఆర్ఎస్ కు బిజెపికి ఉన్న లాలూచి ఏంటి లక్ష కోట్లల్లో మీకు వాటా ఇచ్చారా? అని ప్రశ్నించారు.

మన కష్టాలు తీరాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని,ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే నియోజకవర్గంలో యాదవ సోదరులు అప్పులు తెచ్చి డీడీలు కట్టిన యాదవులకు ఇంతవరకు గొర్రెలు పంపిణీ చేయలేదని,43వేల రూపాయల డీడీలు రెండు సంవత్సరాల క్రితం కట్టి మోసపోయిన నా యాదవ సోదరులందరికి మొదటిపనిగా వీళ్ళ ముక్కు పిండి,కట్టిన డబ్బులకు గొర్రెలు అందజేయడం జరుగుతుందని మీ శీనన్నగా భరోసా ఇస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ 500కె ఇస్తామని, ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోనే భర్తీ చేస్తామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని మాయమాటలు నమ్మి కలవకుండా చంద్రశేఖర్ రావుకు రెండుసార్లు అధికారం ఇచ్చారు కానీ దళిత బంధు దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లాంటి వాగ్దానాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన కేసీఆర్ వాటిని నిరబెట్టుకోలేదన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో మాత్రం ఆరు రాజకీయ ఉద్యోగాలు వచ్చాయి తప్ప యువతకు ఒక్క ఉద్యోగం రాలేదని, యువతని రైతులను మహిళలను గిరిజలను మోసం చేశారని, కెసిఆర్ మోసం చేయనివారు ఎవరు లేరని, తెలంగాణ ప్రజలను మోసం చేసి మూడోసారి ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నారని తెలిపారు. సిపిఐ పార్టీకూడా 119నియోజకవర్గాల్లో మాకు మద్దతిస్తుందని షర్మిల స్వచ్ఛందంగా కేసీఆర్ పాలన రావద్దని కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని షర్మిలకు కాంగ్రెస్ పార్టీ తరపున తన తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 30 జరిగె అసెంబ్లీ ఎన్నికల్లో మీ శ్రీనన్న గుర్తు హస్తం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఆయన వెంట పీసీసీ నాయకులు రాయల నాగేశ్వరావు, జిల్లా నాయకురాలు స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, సీపీఐ నాయకులు మల్లేష్ కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, ఈశ్వరమాదారం సర్పంచ్ ఎర్రబోలు సూర్యానారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బజ్జురి వెంకట్ రెడ్డి, మంకెనా వాసు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, జూకూరి గోపాల్ రావు, యడవల్లి ముత్తయ్య, పిర్యానాయక్ హాఫీజ్ వుద్దీన్, అంజి రెడ్డి, వీరారెడ్డి, కందుల కృష్ణా, మోదుగు రాంబాబు తదితరులున్నారు.

# తక్కువ వడ్డీపై పర్సనల్ లోన్లు ఇచ్చే బ్యాంకులివే..!

న్యూ డిల్లీ నవంబర్ 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): అత్యవసర పరిస్థితుల్లో నిధులు దొరక్క పోవచ్చు. అప్పటికప్పుడు డబ్బు కావాలంటే పర్సనల్ లోన్లే శరణ్యం. ప్రభుత్వోద్యోగి అయినా, కార్పొరేట్ సంస్థలో ఎగ్జిక్యూటివ్ అయినా పర్సనల్ లోన్ తీసుకోవాల్సిందే. కాకపోతే ఇంటి రునం, కారు లోన్, బంగారం రుణంతో పోలిస్తే పర్సనల్ లోన్ మీద వడ్డీరేట్లు కాస్త ఎక్కువే. అయినా ఆయా బ్యాంకులు ఇచ్చే వడ్డీరేట్లు చెక్ చేసుకుని తక్కువ వడ్డీపై రుణాలిచ్చే బ్యాంకులను ఎంచుకోవచ్చు. అంతే కాదు మీ క్రెడిట్ స్కోర్ మెరుగ్గా ఉన్నా.. వడ్డీ రేటు దిగి వస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తీసుకునే లోన్ వ్యక్తిగత రుణం.. దీనికి కొల్లెటరల్ సెక్యూరిటీ ఉండదు. బంగారం రుణం తీసుకుంటే బంగారం ఆభరణాలు తాకట్టు పెట్టి రుణం తీసుకుంటారు. ప్రస్తుత ఐదు బ్యాంకులు తక్కువ వడ్డీరేటుపై పర్సనల్ రుణాలిస్తున్నాయి.

బ్యాంక్ పేరు - వ్యక్తిగత రుణం మొత్తం - రుణం గడువు - వడ్డీరేటు (శాతం)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర- రూ.20 లక్షల వరకూ - 84 నెలలు -10.00

పంజాబ్ & సింధ్ బ్యాంక్ - రూ. 3 లక్షల వరకూ - 60 నెలలు - 10.15-12.80

బ్యాంక్ ఆఫ్ ఇండియా - రూ.20 లక్షల వరకూ - 84 నెలలు - 10.25

ఇండస్ ఇండ్ బ్యాంక్ - రూ.25 లక్షల వరకూ -12 -60 నెలలు - 10.25-32.02

బ్యాంక్ ఆఫ్ బరోడా - రూ.20 లక్షల వరకూ - 48-60 నెలలు -10.35-17.50

# విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తా

- గడిచిన జీవితం నాకోసం ప్రస్తుత జీవితం మీకోసం
-బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గోలి మోహన్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి):




వేములవాడ నియోజకవర్గం వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ, చంద్రగిరి, ,చింతల్ ఠానా,అనుపురం, రుద్రవరం, సంకెపల్లి, కోడి ముంజ, ఆరేపల్లి, శాత్రాస్ పల్లి గ్రామాలలో ఆదివారం బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ ఇంటింటి గడపగడప ప్రచారం తోపాటు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ వేములవాడ మండలం వెనుకబడ్డ ప్రాంతం కాదు వెనుకకు నెట్టేయబడిన ప్రాంతంగా, తను ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే వేములవాడ మండలంలో చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాల్లో పెట్టిస్తానని మరియు విదేశాలకు వెళ్లడానికి సహాయం చేస్తానని అన్నారు. అలాగే పెద్ద అన్ని డిజిటలైజేషన్ చేపిస్తానని, ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే సంవత్సరానికి ఒక జాబ్ మేళా నిర్వహిస్తాను వేములవాడ ప్రాంతంలో ఇద్దరు దొరలకు ఒక బీసీ నాయకునికి యుద్ధం జరుగుతుంది ఈ యుద్ధంలో బీసీ నాయకున్ని గెలిపించాలని కోరారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే కడుపులో పెట్టి చూసుకుంటానని, అందరి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలా మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సమస్యల పరిష్కారం


-మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు

హుస్నాబాద్ నవంబర్ 19 ( నేటి నిజం ప్రతినిధి : సి ఎం కేసీఆర్ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి



తెలంగాణ తీసుకువచ్చారని, కొత్త రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దారని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు అన్నారు. సైదాపూర్ మండలంలోకి చింతలపల్లి, గొడిశాల, ఆకునూరు, సైదాపూర్ గ్రామాల్లో అయన సమావేశాలు నిర్వహించారు. బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెప్టెన్ కు ఆయా గ్రామాల్లో ఘనస్వాగతం లభించింది. ఆయా సమావేశాల్లో కెప్టెన్ మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు రాక పంటలు ఎండిపోయి, రైతులు నష్టపోయి ఆత్మహత్యలు చూసుకునేవారని గుర్తు చేసారు. అన్ని రంగాల్లో తెలంగాణకు నష్టం జరిగిందని, కానీ ఆనాడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు పదవుల వ్యామోహంలో ఉన్నారు తప్ప ఉద్యమంలో పాల్గొనడానికి వెనకడుగు వేశారని, సీమాంధ్ర నాయకులకు తొత్తులుగా వ్యవహరించిన విషయం వాస్తవం కదా? అని ప్రశ్నించారు. ఆనాడు.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వక తాత్సారం చేసినందువల్లే నాడు ఉద్యమకారులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి జనం పాతరేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రము వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందని, సంపదను పెంచి వేల కోట్ల రూపాయలు ప్రజల సంక్షేమం కోసం వెచ్చిస్తోందని అన్నారు. దేశంలోనే బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీలు ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసారని ప్రశ్నించారు. బీ ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో బాగుందని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. మళ్ళీ సి ఎం గా కేసీఆర్ పగ్గాలు చేపడతారని, ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ గెలవబోతున్నారని అయన జోస్యం చెప్పారు. సతీష్ కుమార్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రశంసించారు. ఇంకా పదిరోజులు మాత్రమే ప్రచారానికి సమయం ఉందని, గ్రామాల్లో కార్యకర్తలు విభేదాలు పక్కనబెట్టి ప్రతి ఇంటికి వెళ్లి లబ్దిదారులను కలిసి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కెప్టెన్ తో ఉన్న అనుబంధాన్ని, అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రోజులు గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. కెప్టెన్ తమ గ్రామానికి రావడం సంతోషకరమని, తాము సతీష్ బాబును గెలిపించుకుంటామని స్పష్టం చేసారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న చల్మెడ



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు పాల్గొన్నారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కముటాల వేణు - హరితల కూతురు వేదశ్రీ - సంతోష్ కుమార్ ల వివాహంతో పాటు కొలనూర్ పాక్స్ వైస్ చైర్మన్ కాసవేని మహేష్ - సుజాత, సుద్దాల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సుంకే పర్శరాములు - జలజ, అగ్రహారం ఆంజనేయ దేవస్థానం బోర్డ్ సభ్యుడు పెరుమాండ్ల రవిచందర్ గౌడ్ సోదరుడి కుమార్తె రుచిత - శివ గౌడ్ ల వివాహ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే రమేశ్ బాబుతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వారి వెంట మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్,ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు, కోనరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు గోవు పర్శరాములు, సీనియర్ నాయకులు కట్కూరి శ్రీనివాస్, తీగల వెంకటేశ్వర రావు, శ్రీ కుమార్, కొండ కనకయ్య, కృపాల్ తదితరులు ఉన్నారు.

# సినీ హీరో సుమన్‌కు కరాటే మాస్టర్ల ఘన స్వాగతం..

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ స్వామి వారి దర్శనానికి విచ్చేసిన సినీ హీరో సుమన్కు కరాటే మాస్టర్లు ఘనస్వాగతం పలికారు. ఆదివారం వేములవాడ కు విచ్చేసిన సినీ హీరోకు నంది కమ్మని వద్ద కాయ్ అసోసియేషన్ తరపున స్వాగతం పలికారు. హాయ్ ప్రధాన కార్యదర్శి మన్నన్ పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కరీంనగర్లో నేషనల్ కరాటే టోర్నమెంట్కు వస్తున్న సందర్భంగా వేములవాడ రాజన్న దర్శించుకుని టోర్నమెంట్ లో పాల్గొంటానని అన్నారు. కాయ్ కోశాధికారి మంగళగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, అవధూత రజనీకాంత్, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, దేవరాజు, దేవయ్య, రాజశేఖర్, తిరుపతి లు ఉన్నారు.

# ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా: సీఎం సిద్ధరామయ్య

బెంగళూరు, నవంబర్ 19: ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ కోసం డబ్బులు తీసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ఆ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. సీఎం సిద్ధరామయ్య, ఆయన కుమారుడు యతీంద్ర 'క్యాష్ ఫర్ ట్రాన్స్ఫర్' స్కామ్కు పాల్పడినట్లు జేడీ(ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డీ కుమారస్వామి ఇటీవల ఆరోపించారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

కాగా, సీఎం సిద్ధరామయ్య ఈ ఆరోపణలపై ఆదివారం స్పందించారు. తమ ప్రభుత్వంలో ఒక్క ప్రభుత్వ అధికారి బదిలీ విషయంలో కూడా డబ్బులు బదిలీ కాలేదని తెలిపారు. కుమారస్వామి ప్రభుత్వ హయాంలోనే ఇలా నగదు బదిలీ జరిగిందని ఆరోపించారు. 'బదిలీల కోసం వారు (కుమారస్వామి, జేడీఎస్ నేతలు) తీసుకున్న డబ్బు గురించి ఆయన (కుమారస్వామి) మాట్లాడుతున్నారు. ఆయన హయాంలో డబ్బులు తీసుకున్నారు. మా హయాంలో మేం డబ్బులు తీసుకోలేదు. నేను ఇంతకు ముందే చెప్పాను. ఒక్క బదిలీ విషయంలో అయినా డబ్బు తీసుకున్నట్లు రుజువైతే రాజకీయాల నుంచి తప్పుకుంటా. ఆయన (కుమారస్వామి) వంద సార్లు ట్వీట్ చేయనివ్వండి. నేను బదులివ్వదలచుకోలేదు' అని అన్నారు.




# మహేశ్వరం నియోజవర్గంలో బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న వలసలు..

-తాజాగా బీజేపీ, కాంగ్రెస్ నాయకుల చేరికలు



హైదరాబాద్, నవంబర్ 19: మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లోకి వలస బాట పడుతున్నారు. తాజాగా తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23 డివిజన్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కోఆప్షన్ సభ్యురాలు గుర్రం ప్రసన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖా మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ (అఓ ఐఅఖీ) ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు.

నియోజక వర్గంలో అభివృద్ధి చేసిన వారిని ఓటర్లు ఆశీర్వదిస్తారన్నారు. కొత్తగా వస్తున్న వారిని నమ్మవద్దని కోరారు. తెలంగాణ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. మహేశ్వరం నియోజక వర్గంలో అనేక కంపెనీలు తీసుకు వస్తానని , దీని వల్ల యువతకు ఉద్యోగ, ఉఅనంతరం వీఎం హోం మైదానంలో వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. విజయపురి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. హుడా కాంప్లెక్స్‌లో అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఆర్కేపురం, నవంబర్ 19 : కాంగ్రెస్, బీజేపీని నమ్మితే మోసపోతామని మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆర్కేపురం డివిజన్ హరిపురి కాలనీకి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పదేళ్ల కాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌ని గెలిపిస్తేనే బతుకులు బాగుంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిరంతర అభివృద్ధి కొనసాగాలంటే 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటెసి తనను గెలిపించాలని కోరారు.

ఈ అయిదు సంవత్సరాల కాలంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీపడకుండా సీఎం కేసీఆర్‌తో మాట్లాడి నిధుల కొరత లేకుండాచూశామని వివరించారు. మరింత అభివృద్ధి కోసం మరోసారి తనను ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.